కొండగట్టులో జయంతి ముగిసినా..

## తగ్గని భక్తజనం



2లో...

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 39




# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9, ఏప్రిల్ 2023 16 పేజీలు


- సింగరేణి కార్మికుల మహాధర్నా సక్సెస్
- ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు ఆందోళన తప్పదు
- కార్మిక వ్యతిరేక విధానాలకు బిజెపి తగిన మూల్యం చెల్లిస్తుంది
- పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్నా నిర్వహించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్



2లో..

## ఖబడ్దార్
# సింగరేణి జోలికొస్తే సహించం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటీకరణ చేసే కుట్రలు మానుకోకపోతే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భాజాప ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సింగరేణిలో ప్రైవేటీకరణ ఆపివేయాలనే పోరాటం సింరగేణి కార్మికుల ఆర్థిక పోరాటం మాత్రమే కాదు, ఆత్మగౌరవ పోరాటం అని మంత్రి అన్నారు. శనివారం నాడు గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో జరిగిన మహాధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగం చేశారు.




## 12న నూతన వ్యవసాయ కళాశాల
# భవనం ప్రారంభోత్సవం

- భవనాన్ని ప్రారంభించనున్న మంత్రులు కేటిఆర్, నిరంజన్‌రెడ్డి
- ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలం జిల్లెల్ల శివారులో నిర్మిస్తున్న వ్యవసాయ కళాశాల ప్రారంభానికి సిద్దమైంది. 35 ఎకరాల విస్తీర్ణంలో 69.30 కోట్లతో ప్రభుత్వం ఈ కళాశాలను ఏర్పాటు చేసింది.

2లో..




# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి




16లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సిపిఆర్ (హృదయ శ్వాసకోశ పురర్జీవనచర్య) పై శిక్షణ పొందడం ద్వారా కొంతమేర గుండె పోటు మరణాలను నియంత్రించే అవకాశం ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు.

అన్ని స్థాయిలకు చెందిన పోలీసులుకు సిపిఆర్‌పై శిక్షణ

జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

## పది పరీక్షలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా



16లో..

# ఈ నెల 12న నూతన వ్యవసాయ కళాశాల భవనం ప్రారంభోత్సవం






మొదటి పేజి తురువాయి..

అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాల, సెమినార్ రూమ్‌లు, అధ్యాపకుల గదులు, అసోసియేట్ డీన్ చాంబర్, ఆధునిక లైబ్రరీ ఏర్పాటు చేశారు. ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ కళాశాల భవనం, హాస్టల్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఇంచార్జి వైస్ ఛాన్స్‌లర్ రఘునందన్‌రావు, రిజిస్ట్రార్ డాక్టర్ సుధీర్‌బాబు వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ సీమ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్రస్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను, సభాస్థలిని పరిశీలించారు. వ్యవసాయ కళాశాల భవనం ప్రారంభోత్సవం అనంతరం మంత్రులు రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్న దృష్ట్యా కళాశాల ప్రక్కన సభా వేదికను సిద్ధం చేయాలన్నారు. వేదిక ప్రక్కన వీఐపీలకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు, రైతులకు తాగునీటి, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చే ముఖ్య అతిథులు, వీఐపీలకు భవనంకు సంబంధించి సివిల్ స్ట్రక్చర్‌తో పాటు అన్ని విభాగాల ఫంక్షనింగ్(పనితీరు) తెలిసేలా ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు వైస్ ఛాన్స్‌లర్ సూచించారు. వెంటనే పనులు ప్రారంభించి మంగళశారం మధ్యాహ్నం కల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డీవో టి.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, జిల్లా వ్యవసాయ అధికారి రణధీర్‌రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభకు బయలు దేరిన మండల బీజేపి నాయకులు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట :**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం జరుగుతున్న ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు కార్ల కాన్వాయ్‌లతో ఇల్లందకుంట మండల బీజేపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేసి దేశానికి అంకితమిచ్చి చేసే ప్రసంగం వినడానికి పెద్ద ఎత్తున భాజపా శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవ రెడ్డి, మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, మట్ట పవన్ రెడ్డి, జిల్లేల శ్రీపాల్‌రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఖబడ్ధార్ సింగరేణి జోలికొస్తే సహించం

మొదటి పేజి తురువాయి..

సింగరేణి సంస్థ వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు ఒక లక్ష కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ఫలితంగా సింగరేణి కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి అన్నారు. సింగరేణి సంస్థలో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా ప్రతి సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ఏటేటికి అధిగమించి వేల కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తుందని మంత్రి ఉదహరించారు. అలాంటి లాభాల బాటలో ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం ఎందుకు చేయాల్సి వస్తుందని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసి పచ్చని తెలంగాణ రాష్ట్రంలో చిచ్చు పెట్టే కుట్రలు బంద్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు గత ఇరవై రెండు సంవత్సరాల కాలంగా ప్రతి కార్మికుని నుంచి అధికారులు అందరూ ప్రతీ సంవత్సరం వేలాది రూపాయలు అదనంగా లాభాల వాటా తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వం రంగ పరిశ్రమల కంటే భిన్నంగా ఉచిత విద్య, వైద్యం, ఉచితంగా గ్యాస్, కరెంట్ ఇలా అనేక సౌకర్యాలు సింగరేణి కార్మికులు పొందుతున్నారని మంత్రి వివరించారు. ఒక వేళ సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ చేస్తే ఇలా వర్తిస్తున్న సౌకర్యాలు రద్దవుతాయని, ఆ తర్వాత వారసత్వ ఉద్యోగాలు లాంటి ప్రధాన పథకాలు కూడా రద్దు చేస్తారని ఆయన చెప్పారు. సింగరేణి కార్మికుల ఆస్తిత్వం దెబ్బ తీసే ఇలాంటి ప్రైవేట్ ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మంత్రి కొప్పుల డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ తగ ఆరు నెలల క్రితం ఇక్కడ ఆర్ఎఫ్‌సిఎల కర్మాగారం జాతికి అంకితం చేయడానికి వచ్చిన సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు లేవని, అయినా సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కన్నా తక్కువ శాతం వాటా కలిగి ఉంది, పరిపాలన బాధ్యతలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని, ఇలాంటి సంస్థను ప్రైవేట్ పరం చేయడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని కూడా చిలక పలుకులు పలికిన నరేంద్ర మోడీ మల్లి తిరిగి బహిరంగ వేలం పాటలు పెట్టారని, కేంద్ర ప్రభుత్వ కుట్రలు బట్టబయలు చేశారని ఆయన వివరించారు. ప్రైవేటీకరణ చేస్తే కార్మికుల ప్రయోజనాలు పోయే అవకాశం ఉన్నందున కార్మికులు ఏ స్థాయిలో ఆందోళనలు, పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పుతూ ఎంతటి దీర్ఘ కాలిక పోరాటాలకైనా కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, నాయకులు వడ్డెపల్లి శంకర్, గండ్ర దామోదర్, ఐలి శ్రీనివాస్, శంకర్ నాయక్, మంద రమేష్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, పాతపల్లి ఎల్లయ్య, సాగంటి శంకర్, మూల విజయారెడ్డి, అడ్డాల రామస్వామి, తానిపర్తి గోపాల్ రావు, తోడేటి శంకర్ గౌడ్, నడిపల్లి మురళీధర్ రావు, బొడ్డు రవీందర్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్, పెంట రాజేష్, అడ్డాల స్వరూప, రాకం వేణు తదితరులున్నారు. అలాగే కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య సాంస్కృతిక కళాకారులు దయా నర్సింగ్, కొప్పుల రాజనర్సు, జనగాం రాజనర్సు, ఇ.పద్మ, జి.రమ తదితర కళాకారులు తెలంగాణ ఉద్యమ పాటలతో ఈ ప్రాంతమంతా ఉత్సాహ పరిచారు.





కొండగట్టులో జయంతి ముగిసినా..

# తగ్గని భక్తజనం

మొదటి పేజి తురువాయి..

**మల్యాల, ప్రభాత వార్త:** రంగా పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు శుక్రవారంతో ముగిసినప్పటికి కూడా భక్తులు దీక్ష స్వాములతో ఆలయం కిటకిటలాడుతుంది. శనివారం రోజు కూడా పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. అంతేకాకుండా రానున్న పెద్ద హనుమాన్ జయంతి దృష్ట్యా దీక్షలు చేపట్టిన స్వాములు కూడా శనివారం కావడంతో అంజన్న దర్శనానికి వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా ఆలయంలో శ్రీ స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించగా, ఆలయంలో అఖండ హనుమాన్ చాలీసా పారాయణం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు చాలీసా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జార్జి రెడ్డి 51వ వర్ధంతి సభలను

# జయప్రదం చేయండి

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్**

**ముత్తారం, ప్రభాతవార్త.**




ఉస్మానియా యూనివర్శిటీ ధృవతార, వేగు చుక్క జార్జి రెడ్డి 51వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 14 నుంచి 18 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సదస్సులు, సమావేశాలు, సభలను జయప్రదం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ పిలుపునిచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పిడిఎస్‌యు ముఖ్య కార్యకర్తల సమావేశం ఓడేడులోని పిడిఎస్‌యు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు జార్జి రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రజల పక్షాల నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నక్క పవన్, గణేష్, మల్లికార్జున్, అజయ్, డేవిడ్, సంజీవ్, రాకేష్‌లు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌లో అడ్రస్ లేని కార్మిక చట్టాలు

**- అభద్రతా భావంలో కాంట్రాక్టు కార్మికులు**

**- ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త**

ఆర్ఎఫ్‌సిఎల్‌లో కార్మిక చట్టాలకు అడ్రస్ లేదని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆర్ఎఫ్‌సిఎల్ బ్రాంచి నిర్మాణ జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భగా ముందుగా ఆయన జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ముంజహరీష్ చిత్ర పటానికి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పని భారం , ఉద్యోగ భద్రత, అమలుకు నోచుకోని కార్మిక చట్టాలు, అధికార కాంట్రాక్టర్ల నియంతృత్వ పోడకలకు వ్యతిరేకంగా సంఘం నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో కార్మిక వర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఐక్య ఉద్యమాల్లో పాల్గొనాలని, ఐక్యమత్యంలో సంఘటితంగా హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చిన నిలబడాలని ఆయన కార్మికులను కోరారు. సమావేశంలో నాయకులు ఈ.నరేష్, సిహెచ్.శంకర్, బుచ్చన్న, బాసవేని రమేష్, కె.మొగిలి, ఎం.దుర్గయ్య, రాంకి, ఐద శ్రావణ్, ఎనగందుల రవీందర్, మధూకర్, జక్కుల తిరుపతి, నక్క మల్లేష్, సురేష్ శ్రీకాంత కుమార్, హరీష్ తండి ముంజ రవి తదితరులున్నారు. అనంతరం ఆర్ఎఫ్‌సిఎల్ బ్రాంచి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తదనంతరం పలు తీర్మాణాలు చేశారు.



# వన్యప్రాణుల వేటకు విద్యుత్ తీగలు అమర్చి వ్యక్తి మృతికి కారకులైన నిందితుల అరెస్ట్

**- ఎనిమిది మంది వేటగాళ్లను అరెస్టు చేసిన వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి**

**- అటవీ జంతువులను వేటాడితే తీవ్రమైన చర్యలు తీసుకుంటాం**

**- డీఎస్పీ నాగేంద్రచారి**

*వేములవాడ, ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వన్యప్రాణుల వేటకు విద్యుత్ తీగలు అమర్చి వ్యక్తి మృతికి కారకులైన ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. అటవీ జంతువుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి బూక్య కిషోర్ అనే వ్యక్తి మృతిచెందిన ఘటన కోనరావుపేట మండలం భూక్యరెడ్డి తండాలో గత రెండు రోజుల క్రితం తీవ్ర విషాదాన్ని నింపింది. కిషోర్ మృతికి సంబంధించి నిందితులను వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో 8 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ అటవీ జంతువుల కోసం ఎంతటి వారైనా విద్యుత్ తీగలు అమర్చితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు అడవి జంతువుల మాంసాన్ని ఎవరెవరికి విక్రయించారో తెలుసుకునేందుకు గత సంవత్సరం నుంచి నిందితుల ఫోన్ కాల్ డేటాను సేకరిస్తున్నట్లు వివరించారు. అటవీ జంతువుల మాంసాన్ని విక్రయించిన వారితో పాటు కొన్నవారిని కూడా కేసు నమోదు చేసి బైండోవర్ చేస్తున్నట్లు వ్యాఖ్యానించారు. గోవిందారం తండాలో కూడా అడవి జంతువుల కోసం వేట కొనసాగిస్తున్న మరో ఎనిమిది మందిని కూడా త్వరలోనే అరెస్టు చేయబోతున్నట్లు తెలిపారు. గత ఆరు నెలల క్రితం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో కూడా అడవి జంతువులకు అమర్చిన కరెంటు షాక్‌తో ఓ వ్యక్తికి గాయం అయినట్లు అతని ద్వారా ఫిర్యాదు తీసుకొని వారిని శిక్షిస్తామని తెలిపారు. వన్య ప్రాణులను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అడవుల మనుగడ కొనసాగాలంటే జంతువులు ఉండాలని అలాంటి జంతువులు వేటగాళ్లకు బలైతే అడవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని సూచించారు. భూక్య కిషోర్ మృతి చెందిన ఘటనపై కేసులు నమోదు చేసి 8 మందిని రిమాండ్‌కు పంపుతున్నట్లు వివరించారు. రెండు రోజుల్లో కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో చందుర్తి సిఐ కిరణ కుమార్, కోనరావుపేట ఎస్ఐ రమాకాంత్, వేములవాడ టౌన్ ఎస్ఐ రఫీక్ ఖాన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బహిరంగ చర్చకు మేము సిద్ధమే

## మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పై మొదట చర్చ జరిగిన తర్వాత సిద్ధం

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జెడ్పిటిసిగా ఎమ్మెల్యేగా పది సంవత్సరాలు పనిచేసిన కాలంలో ఎలిగేడు మండలానికి చేసిన అభివృద్ధిపై మొదటి చర్చ జరగాలని ఎలిగేడు టిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. శనివారం ఎలిగేడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ఎటువంటి అభివృద్ధి చేయని మీరు అభివృద్ధి ప్రదాత అయిన దాసరి మనోహర్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. గ్రామ గ్రామాన పాదయాత్రలు చేస్తు న్న మీరు టిఆర్ఎస్ ప్రభుత్వం వేసిన రోడ్లమీద తిరుగుతూ విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించిటన్లు ఉందన్నారు. గ్రామాల్లో రైతులను రైతుబంధు, రైతు బీమా కళ్యాణ లక్ష్మీ పథకం, షాది ముబారక్ ఆసరా పెన్షన్లు అందుతున్నాయా లేదా అని మీ అనుచరులను తెలుసుకొని బహిరంగ చర్చకు వస్తే మేము బహిరంగ చర్చకు సిద్ధమేనన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండి రేణుక రాజనరసయ్య, సర్పం చులు పురం మండల అధ్యక్షుడు మాడకొండల్‌రెడ్డి, సర్పంచులు కొండయ్య, గోపి విజేందర్‌రెడ్డి, గొల్లే కావేరి భూమేష్, బూర్ల సింధుజ, తంగెళ్ల స్వప్న కుమార్, ఐలయ్య యాదవ్, నాయకులు బూర్ల సత్యనారాయణ, బోయిన సత్యం, న్యాతరి పోచయ్య, కవ్వంపల్లి అనిల్‌లు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకులు అందజేత

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో ముస్లిం సంఘం మండల అధ్యక్షుడు ఎండి హాఫీజోద్దీన్ శనివారం నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. రంజాన్ సందర్భంగా కడునిరుపేదలైన ముస్లింలతో పాటు ఇతర కులమతాలవారికి నిత్యావసర సరుకులు అందజేశారు. రంజాన్ సందర్భంగా కడునిరుపేదలైన ముస్లింలతో పాటు ఇతర కులమతాలవారికి నిత్యవసర సరుకులు అందించి తన ఉదారత చాటుకున్నాడు. ఆయన వెంట ఎండి నౌఫీల్ తదితరులు ఉన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు

*మునగాల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన అనాధ శవానికి స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భిక్షాటన చేస్తూ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు తన దృష్టికి తీసుకురావడంతో గ్రామపంచాయితీ సిబ్బంది అంత్యక్రియలు చేపట్టారు. అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాట ుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజేష్, తిరుపయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ

**- నల్ల బ్యాడ్జీలతో సిపిఎం నిరసనలు**

*మేళ్ళచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్ళచెరువులో శనివారం సిపిఎం మండలశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీకి వ్యతిరేకంగా ప్రధాన రహదారిపై మండల సిపిఎం శాఖఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నాలు, రాస్తారోకో, నిరసనలు వ్యక్తం చేశారు. నిరసనలసభలో మండల కార్యదర్శివట్టెపు సైదులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి మోడీ అనేక విధాలుగా నష్టం చేకూరుస్తున్నాడని, సింగరేణి బొగ్గు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, ప్రభుత రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారని, రాష్ట్రంలో ఉన్న కార్మిక కుటుంబాలకు అనేక విధాలుగా నష్టం చేస్తున్నారని, రాష్ట్ర విభజనచట్టం హామీలను అణువంతకూడా అమలు చేయడంలేదని, ఉపాధి హామీ బకాయి నిధులు ఇవ్వడంలేదని, గిరిజనుల రి జర్వేషన్లు తొక్కిపట్టారని, బిసిల కులగణన చేపట్టడం లేదని, బయ్యారం ఉకు ్క ఫ్యాక్టరీ విషయంలో, మెడికల్, నర్సింగ్ కాలేజీల విషయంలో, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో, ఇంకా అనేక ముఖ్య విషయాలలో రాష్ట్రానికి అభి వృద్ధి కార్యక్రమాలకు తీవ్రంగా ద్రోహం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో మండల ముఖ్య నాయకులు జగన్, అశోక్, ఆదినారాయణ, వినోద్, రాజశేఖర్, శ్రీను, సాంబయ ్య, వెంకటేశ్వర్లుతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అటవీ జంతువుల వేటపై పోలీసుల ప్రత్యేక నిఘా

**- బండపల్లిపై దృష్టిసారించిన పోలీసులు**

*చందుర్తి, ప్రభాతవార్త :*

అటవీ జంతువుల వేటపై పోలీసులకు ప్రత్యేక దృష్టిసారించారు. కోనరావుపేట మండలం వంట్టిమల్ల గిరిజన తండాకు చెందిన యువకుడు అటవీ జంతువులకు అమర్చిన విద్యుత్ వైర్లు తాకి రెండు రోజుల క్రితం మృతిచెందాడు. చందుర్తి మండలం బండపల్లి వడ్డెర కాలనీకి చెందిన ఆరుగురు యువకులు ఈ విద్యుత్ షాక్ అమర్చినట్లు పోలీసులు నిర్ధారించారు. చందుర్తి సిఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ చేపట్టారు. బండపల్లి గ్రామంలో కొంతమంది యువకులు వన్యప్రాణులను వేటాడుతూ దినచరి చర్యను ఎంచుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఏదేమైనా వన్యప్రానుల వేట ఓ నిండు ప్రాణాన్ని బలిగొనడంతో పోలీసులు ఈ సంఘటనపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

# నిరుపేద కుటుంబానికి సిమెంటు బస్తాలు అందించిన బొద్దుల

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన లంక స్వామి ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయి నిలువ నీడ లేకుండా ఉన్నందున కొత్త ఇల్లు నిర్మించుకోవడానికి సిమెంటు బస్తాలు కావాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి 20 సిమెంటు బస్తాలను అందించి తన దాతృత్యాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుచ్చయ్య, కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, కేసీఆర్ సేవాదల్ మండల అధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్, ఉపసర్పంచ్ ముత్యాల స్వామి, చిన్న శ్రీకాంతలు పాల్గొన్నారు.

# బంకింగ్ చంద్ర చటర్జి వర్ధంతి

*చందుర్తి, ప్రభాతవార్త :*



జాతీయ గేయం వందేమాతరం రచయిత బంకించంద్ర చటర్జీ 129వ వర్ధంతి వేడుకలను చందుర్తి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు బంకించంద్ర చటర్జి రచించిన వందే మాతర గేయాన్ని, స్వాతంత్ర్యోద్యమంలో తారకమంత్రంగా స్ఫూర్తినిచ్చిన ఉద్యమాన్ని రగిల్చిన వందేమాతరం నినాదాన్ని, వందేమాతరం ఉద్యమాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కడారి నరేష్, రాకం రవి, రొండి చంద్రకళ, మట్కం మమత, మాడపాటి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని వాహనసేవలు

*మేళ్ళచెరువు ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా వాహనసేవలు, అభిషేకములు, కుంకుమార ్చనలు, విష్ణుసహస్రనామ పారాయణ ములు, హారతులు, దైవనామస్మరణ, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా పల్లగొర్ల మోదీరాందేవ్

*యాదాద్రిభువనగిరి (ప్రతినిధి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మా జ్యోతిరావ్‌పూలే జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా పల్లగొర్ల మోదీ రాందేవ్‌నూ నియ మిస్తూ జీవో జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత మహనీయుని కమిటీలో చోటు దక్కడం అదృష్టంగా భావి స్తున్నానని, 15 సంవత్స రాలుగా తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసినందుకు వైస్ చైర్మన్‌గా భాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి, ఎంపి ఆర్ కృష్ణయ్య,బీసి శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బీసీ భవన్‌లో చైర్మన్,వైస్ చైర్మన్‌లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్‌యాదవ్, బీసీ సంఘం కన్వినర్ లాల్ కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు అంజి, వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, శ్రీకాంత్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

*యాదాద్రిభువనగిరి (ప్రతినిధి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*



భువనగిరి పట్టణంలోని 17వార్డు నవత ట్రాన్స్‌పోర్ట్ పక్క వీధిలో కొల్లోజు వజ్రమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బిఆర్ఎస్ నాయకులు చెన్న మహేష్, వార్డు అధ్యక్షులు గాదె శ్రీనివాస్, గోపాల్, దాసోజు విశ్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

*యాదాద్రిభువనగిరి (ప్రతినిధి), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*



తెలంగాణ పర్యటనలో భాగంగా హైద్రాబాద్ విచ్చేస్తున్న నరేంద్రమోదీ రాష్ట్రంలో ప్యాకేజీల వ్యవస్థ,పేపర్ లీకేజీలపై మాట్లాడాలని, లేని పక్షంలో అడ్డుకుంటామని పిలుపునిచ్చిన యూత్ కాంగ్రెస్ శివాసేనారెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులను పోలీసులు శనివారం ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు వనగంటి వెంకటేశ్‌యాదవ్, బండారి సాయి, వట్టిపల్లి అజయ్, బండారి నవీన్, బండారి భార్గవ్, బండారి మనోజ్, అఖిల్‌లను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.

## కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

*చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో కాకతీయ కమ్మ సేవా సమితి -చౌటుప్పల్ వారి ఆధ్వర్యంలో వక్కంటి తిరుపతయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమని వక్కంటి నాగేంద్రమ్మ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, కాకతీయ కమ్మ సేవా సమితి అధ్యక్షులు రావి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వక్కంటి రాజచంరద్ ం, కార్యదర్శి కానూరి రాంబాబు, కోశాధికారి రావి ప్రసన్న కుమార్, కట్కూరి కిరణ్, చిలువేరు మంగయ్య తదితరులున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

*యాదగిరిగుట్ట, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి నివాసంలో శనివారం గుండాల మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ పురుగుల మల్లేష్‌యాదవ్ సమక్షంలో సుమారు 300మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరగా వారందరికి ఎమ్మెల్యే గొంగిడి సునితా డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని, పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పురుగుల మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, తుర్కల షాపురం మండల సర్పంచ్ జక్కుల రాములుయాదవ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పురుగుల యాదలక్ష్మీ, గుండాల పిఏసీఎస్ వైస్‌చైర్మన్ పూల శ్యామల,వార్డుసభ్యులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంకితభావంతో పనిచేస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు: అయిల కొమురయ్య

*ఆలేరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:*



అంకితభావంతో పనిచేస్తే ఎంతటి లక్ష్యాలనైనా చేరుకోవచ్చని రాష్ట్ర దేవా దాయ శాఖ లీగల్ ఆఫీసర్ అయిల కొమురయ్య అన్నారు. శనివారం ఆయనను ఆలేరులో ప్రేమ సేవా సదనం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి పట్టుదల ఉంటే విజయం మనదే అన్నారు. సమాజసేవలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రేమ సేవాసదనం డైరెక్టర్ మహ్మద్ ఖుర్షీద్‌పాషా,బొందుగుల మాజీ సర్పంచ్‌లు ఆకవరం మోహన్ రావు, జూలుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, చింతకింది వెంకటేశ్వర్లు, చొప్పదండి పూర్ణచందర్, సంతోష్, జగదీశ్వర్, వరుష రాములు, పార్థసారధి, శేషగిరిరావు, కరుణాకార్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్‌కు చల్లమల కృష్ణారెడ్డినే సమర్ధుడు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టలోనే సామాజిక న్యాయం ఉంటుందని, పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందని మండల కాంగ్రెష్ అధ్యక్షులు ఏపూరి సతీష్ అన్నారు. శనివారం నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సతీష్‌ను కాంగ్రెస్ గ్రామశాఖల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుపడాలన్నారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా చల్లమల్ల కృష్ణారెడ్డినే సమర్ధుడన్నారు. ఈ సమావేశంలో ఎండి.అక్బర్ అలీ, రాసమల్ల యాదయ్య, చిలుకూరి అంజయ్య, సిలివేరు నర్సింహా, గోపాల్, పూలమోని నర్సింహా, రాచకొండ రమేష్, జీంకల మారయ్య, ఐతరాజు చంద్రయ్య, రావల నర్సింహా, సర్వేలు శంకరయ్య, ఎర్ర వెంకటేశం, ముత్యాలు, మైలారం రాములు, రాచకొండ లింగస్వామి, ఐతగోని సుభాష్, సత్తయ్య, సాయిలు, ఐలయ్య, మానుపాటి సతీస్, షబ్బీర్, సత్యనారాయణ, జక్కిడి చంద్రారెడ్డి, చెక్క నరిసంమా, పిట్ట కృష్ణ, ప్రవీణ్‌రెడ్డి, జక్కిరి రాజు, సత్తయ్య, చింతకాయల జంగయ్య, ముసాఖాన్, శ్రీశైలం, గోపాల్, వివయ్య, మల్లేశం, విఘ్నేష్, హైమద్, విజయ్, నర్సింహా, చంద్రమౌళి, వంశీ, జున్ను తదితరులున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1978-79 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేలనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి పూర్వ గురువులు అయిన దేవదానంను ఘనంగా సత్కరించారు. నాటి చిన్ననాటి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన బడుగు శ్రీరాములు, కళ్లెం అంజిరెడ్డి, కర్నాటి సత్యనారాయణ, చింతల కరుణాకర్‌రెడ్డి, డి.యాదగిరిరెడ్డి, అంబటి ప్రమీల తదితరులున్నారు.



## ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

*బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*



జుభారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఎయిమ్స్ అభివృద్ధికి రూ.1336 కోట్ల నిధులు మంజూరు చేయడమే కాకుండా వర్చువల్‌గా భవనాల నిర్మాణ సముదాయాలను ప్రారంభించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎయిమ్స్ ఆస్పత్రి ఎదుట ప్రధాని మోడీ చిత్ర పటానికి బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ అభివృద్ధి కోసం రూ.1336 కోట్లను మంజూరు చేయడం, రానున్న ఏడాదిలో పూర్తి స్థాయిలో ఎయిమ్స్‌లో వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు పాదం వినయ్, బోయపల్లి గోపాల్‌రెడ్డి, ఇంజమూరి ప్రభాకర్, సతీష్ నాయక్, సాయి ప్రసాద్, పాండు, సతీష్, సత్యనారాయణ, శంకర్, సాయి, రవిశంకర్, స్వామి, శ్రీకాంత్ తదితరులున్నారు.

## మాంసాహారం వద్దూ..శాకాహారం ముందు

*చౌటుప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

మాంసాహారం వద్దూ.. శాఖా ఆహారం ముద్దు అన్న నినాదాలతో చౌటుప్పల్ మున్సిపాలిటీ తత్వమసి పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో శనివారం పిరమిడ్ సభ్యులు ప్లే కార్డులను పట్టుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ స్పిచ్యువల్ సొసైటీ మూవ్ మెంట్ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మాంసాహారం మానేసి శాఖా ఆహారులుగా మారాలన్నారు. ప్రతిజి స్వామి సూచన మేరకు ధ్యానం సర్వరోగ నివారణి, ధ్యానం సకల భోగకారిణి అని, మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మాంసాహారాన్ని వది లేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. 159 రోగాలకు మాంసాహారంతోనే వస్తాయని, వీటిని దృష్టిలో పెట్టుకుని మాంసాహారం వద్దూ.. శాఖా ఆహారం ముద్దు అంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పిఎస్ఎస్ఎం ప్రసిడెంట్ కందాటి మలాలరెడ్డి, కిరణ్, లక్ష్మీ, సత్య రాజేశ్వర్‌బాబు, మల్ల శివకుమార్, డా॥గుండబోయిన రమేష్ యాదవ్, నక్క వెంకటేశం తదితరులున్నారు.

## కెజిబివి ఎస్ఓను సస్పెండ్ చేయాలి

### జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో మంగళవారంనాడు అర్ధరాత్రి 12గంటల తర్వాత ఒక అగాంతకుడు పాఠశాలలోకి చొరబడి విద్యార్థులు నిద్రిస్తున్న గదిలో చొరబడి, విద్యార్థినులకు భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది. ఇట్టి విషయం ఇక్కడ ఉన్న వాచ్‌మెన్ పాఠశాల ఎస్ఓకి చెప్పిన స్పందించలేదు. మరుసటి రోజు మధ్యాహ్నం 3గం.లకు పాఠశాలకు రావడం జరిగింది వచ్చిన తర్వాత హడావుడిగా తల్లిదండ్రులను భయాందోళన కలిగించే విధంగా సమాచారం అందించడం జరిగింది. తల్లిదండ్రులు హడావుడిగా ఆరాత్రికి పాఠశాలకు చేరుకొని పాఠశాల సిబ్బందిని ప్రశ్నించి సరైన సమాధానం సరైన భద్రత లేకపోవడంతో తమ పిల్లలను ఇండ్లకు తీసుకోవడం జరిగింది. గతంలో కూడా ఫుడ్ పాయిజన్ జరిగి 10 మంది విద్యార్థినులు అనారోగ్యంపాలైన పై అధికారులకు తెలియపరచకుండా సమస్యను దాచి విద్యార్థులను ఇబ్బంది కలిగేలా చేసింది. పాఠశాల నిర్వహణకు ఇచ్చిన బడ్జెట్, వచ్చినా వాడకుండా ఎలాంటి భద్రతపరమైన చర్యలు, సరైన ఆహారం, వసతులు పిల్లలకు అందించకుండా నిర్లక్ష్యం వహించిన ఎస్ఓని సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి దేవరకొండ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎండి.ఖదీర్, రమావత్ సేవ నాయక్, రమావత్ లక్ష్మణ్, కొర్ర నాగరాజు నాయక్, మురళి కృష్ణ, కొత్త అఖిల్, కోటేష్, పసుపులేటి శివ, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జ్యోతిరావు పూలే జయంతిని విజయవంతం చేయాలి

**జిల్లా బిసి నాయకులు**


*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



ఈనెల 11న జిల్లా కేంద్రంలో జరిగే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర బిసి నేతలు హరి అశోక్‌కుమార్, ముసిపట్ల లక్ష్మీనారాయణ, గాజుల నాగరాజులు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని బిసి సంక్షేమ జిల్లా కార్యాలయంలో పూలే జయంతి వేడుకల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఈనెల 11 మంగళవారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే పూలే జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషతో పాటు మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు, సుంకె రవిశంకర్, రమేష్‌బాబు, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, ఎల్. రమణ, జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సాయిబాబా, సంక్షేమ హాస్టల్ అధికారి వెంకటరెడ్డి, జిల్లా బిసి నాయకులు బ్రహ్మాండ భేరి నరేష్, కొండ లక్ష్మణ్, చింతల గంగాధర్, భూమి రమణకుమార్, కస్తూరి శ్రీమంజరి, జాజాల రమేష్, జీకూరి శ్రీహరి, సంజయ్ సామ్రాట్, బండారి విజయ్, పులి నర్సయ్య, పెండెం గంగాధర్, రామ్ చందర్, జలజ, సింగం పద్మ, కొక్కు గంగాధర్, సింగం భాస్కర్, కచ్చు లత, పుప్పాల మహిపాల్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పోతుల నర్సయ్య కుమారుని వివాహం ఇటీవల జరుగగా శనివారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నర్సయ్య ఇంటికి ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్ రెడ్డి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ వెంట ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, జడ్‌పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ కొత్తిరెడ్డి కాంతారెడ్డి, ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మి భూమయ్య, నాయకులు అడిగొప్పుల సత్యనారాయణ, చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో సింగరేణి కార్మికుడు మృతి

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన గొట్టిముక్కల రాజిరెడ్డి అనే సింగరేణి కార్మికుడు గుండె పోటుతో మృతి చెందాడు. సింగరేణి ఓసిపి 3లో కేబుల్ ఆపరేటర్‌గా పని చేస్తున్న రాజిరెడ్డి శుక్రవారం విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా గుండె పోటు రావడంతో కుప్పకులాడు. దీన్ని గమనించిన తోటి కార్మికులు హుటాహుటిన ఆయనను గోదావరిఖనిలోని సింగరేణి ఆసుపత్రి తరలించగా, అప్పటికే రాజిరెడ్డి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనలో మండలంలోని కేశనపల్లి గ్రామంలో విషాద ఛాయలు అమలు కున్నాయి. రాజిరెడ్డికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు, భార్య ఉన్నారు.

# అరెస్టులతో ప్రశ్నించే గొంతును అణచి వేయలేరు

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలి హౌస్ అరెస్టు అప్రజాస్వామికం**

**జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్రానికి వస్తే కాంగ్రెస్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీత రావును హౌజ్ అరెస్టు చేయడం ఏంటని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని నిబంధన ఏమైనా పెట్టారా..? ఈ అప్రజాస్వామిక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో సమస్యలే లేవన్నట్లుగా కనీసం పదో తరగతి పరీక్షల కేంద్రం వద్ద ఇద్దరు కానిస్టేబుళ్లు ఉండేలా చర్యలు చేపట్టకుండా ప్రజలను చైతన్య పరుస్తూ, సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సునితా రావును హౌజ్ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అరెస్టులతో ప్రజల పక్షాన చేసే పోరాటం స్పూర్తిని, ప్రశ్నించే గొంతును అణచి వేయలేరని విజయలక్ష్మి హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నాయని ధ్వజ మెత్తారు. సిలిండర్ ధరలు పెంచి, తెలంగాణ ఆడ బిడ్డలను గోస పోసుకుంటున్న మోడీకి, మహిళా సంరక్షణ చట్టాలు అమలు చేయడంలో విఫలమైన బిఆర్ఎస్ నాయకులకు సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రధాని మోడీని అడ్డుకోవాలని పిలుపునిస్తే రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిని హౌజ్ అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతును అణచివేయలేరని, సునీతారావు హౌజ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి అన్నారు.

# రంజాన్ మాసం ముస్లిం సోదరులకు పవిత్రమైనది

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న సంజయ్ కుమార్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభా



కాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులు పవిత్రంగా, ఉపవాస దీక్షతో కొనసాగిస్తారని, తెరాస ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని అన్నారు. జగిత్యాల నియోజక వర్గంలో మస్జీద్, షాదీఖాన, అశుర ఖానల అభివృద్ధి కోసం నిధులు కేటాయి ంచడం జరిగిందని అన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వ హాయంలో మైనార్టీ ఓవర్సీస్ విద్య కోసం రూ. 20 లక్షల



ఆర్థిక సహాయం ఇస్తున్నామని, మజీద్‌లో పనిచేసే ఇమామ్, మౌజన్‌లకు ఫింఛన్ అందజేస్తున్నామని, ముస్లిం సోద రులకు రంజాన్ మాసం పురస్కరించుకొని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క పేద ముస్లింలకు ఉచితంగా బట్టలు, విందు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. షాది ముబారక్ ద్వారా రూ. 100116/- అందజేస్తున్నామని, మైనార్టీ గురుకుల విద్యాలయాల ఏర్పాటు ద్వారా నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తూ ఒక్కొక్క విద్యార్థిపై ఒక లక్ష రూపాయలు ఖర్చు పెడుతున్న రాష్ట్రంలో దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల మత తేడా లేకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందజేస్తున్నామన్నారు. శాంతి భద్రతల విషయంలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందని, తద్వారా విదేశి కార్పోరేట్ కంపెనీలు రాష్ట్రంలో లక్షల కోట్లు పెట్టు బడులు పెడుతున్నాయని అన్నారు. దేశ తలసరి ఆదాయం కన్నా రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువ అని అన్నారు. నేడు ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందని అన్నారు. లక్ష్మీపూర్ గ్రామంలో 9 ఏండ్లలో రూ. 24.49 కోట్ల నిధులు రావడం జరిగిందని, గతంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చేవా అని ప్రశ్నించారు. గ్రామ, మండల, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెనిద్రతో ప్రతి విషయం తెలుస్తుంది

**గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేశాం**

**పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తాం**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మీరు నేను కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో నిద్ర చేయడంతో ప్రతి విషయం తన దృష్టికి వస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండల లక్ష్మీపూర్ గ్రామంలో మీరునేను కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి గ్రామంలో పలు వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ స్థానిక మహిళలు, యువకులు, రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు తీరును తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను డప్పు చప్పుల్లతో గ్రామంలోకి స్వాగతం పలికిన గ్రామ యువకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. గ్రామంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరునేను కార్యక్రమం ద్వారా ప్రజలను నేరుగా కలిసే



అవకాశం ఉన్నదని సమస్యలను అధికారుల ద్వారా వెంటనే పరిష్కారం చూపడానికి మీరు నేను కార్యక్రమం చేపట్టి పల్లెనిద్ర చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం చేపట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్మీపూర్ గ్రామానికి 9 సంవత్సరాలలో 24.49 కోట్లు నిధులు, ఒక్కో ఇంటికి రూ. 2.50 లక్షల చొప్పున ఖర్చు చేశామని, గ్రామంలో మొత్తం 991 ఆసరా పెన్షన్ దారులకు నెలకు రూ. 20 లక్షలు, 271 మందికి బీడిలు చేసే ఆడ బిడ్డలకు నెలకు రూ. 5.50 లక్షల పెన్షన్, గ్రామంలో 1416 మందికి రేషన్‌కార్డుదారులకు ప్రతినెల ఒక్కొక్కరికి 58140 కిలోల బియ్యం పంపిణీ, 1510 ఎకరాలకు సాగునీరు, 28 మంది బాలింతలకు కేసిఆర్ కిట్, 552 వ్యయసాయ మోటర్లకు ఉచిత విద్యుత్, యాదవులకు రూ. 20 లక్షల సబ్సిడీ గొర్ల యూనిట్స్, గ్రామంలో 40 డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం రూ. 2.8 కోట్లు, మిషన్ కాకతీయ ద్వార రూ. 90 లక్షలతో మూడు చెరువులను బాగు చేసుకున్నామని అన్నారు. 7 లక్షల చేప పిల్లలను పంపిణీ, 1800 కరెంట్ పోల్స్, ట్రాన్స్‌పార్మర్ కోసం చేసిన ఖర్చు రూ. 10 లక్షలు, గ్రామాల్లో కుల సంఘాల



భవనాలకు నిధులు మంజూరు ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని ప్రజలకు వివరించారు. బిజెపి నాయకులు తెలంగాణలో కుల, మత కల్లోలాలు సృష్టించాలని చూస్తున్నారని, తెలంగాణకు అవార్డులు ప్రకటిస్తూనే నిధులలో కోత పెడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థుల కోసం యువత కోసం అనేక కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలు అప్రమత్తతో ఉండాలని అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు

**-24 గం.ల షాపులు ఓపెనింగ్ జీవో మీద ప్రభుత్వం పూర్తి స్పష్టత ఇవ్వాలి**

**-కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

<u>మల్లాపూర్ - ప్రభాతవార్త :</u>



రాష్ట్రంలో పేపర్ లీకేజీలతో 35లక్షల మంది విద్యార్థుల జీవితాలతో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు చెలగాటమాడుతున్నారని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా గ్రూప్ వన్ మొదలుకుని 10వ తరగతి పేపర్ల వరకు లీకేజి అవడం అంటే ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో రాష్ట్ర ప్రజలందరికి అర్థమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వాల హయంలో ఎప్పుడూ కూడ గ్రూప్స్ పేపర్ లీక్ కాలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక బిఆర్ఎస్ ప్రభుత్వం మొదటిసారి నిర్వహిస్తున్న గ్రూప్ వన్ లీకేజి అవ్వడం ఎంత దుర్మార్గమని తెలిపారు. మా అధ్యక్షుడు చెప్పినట్లు గ్రూప్ వన్ పేపర్ లీకేజిలో మంత్రి కెటిఆర్ హస్తం పిఎ హస్తం ఎంత వరకు ఉందో అధికారులు కూపీ లాగుతున్నారాని రేవంత్‌రెడ్డి ఫిర్యాదు మేరు ఈడి కేసు నమోదు చేసిందని త్వరలోనే దీని వెనుకాల ఉన్న పెద్ద మనుషులు అందరూ బయటకు వస్తారాని తెలిపారు. మరోపక్క పదవ తరగతి హిందీ పేపర్ లీకేజిలో పిషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాత్ర ఉండడం ఏంటని తెలిపారు. అంతేకాకుండా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపడం కోసం 24గం.లు షాపుల మీద స్పష్టత ప్రకటన ప్రకటన ఇవ్వాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో పోచంపల్లి రాజిరెడ్డి తండ్రి, బండారి రమేష్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు పుండ్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఇట్టెడి నారాయణరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మెన్ సుంకెటి నారాయణరెడ్డి, నాయకులు మిట్టపల్లి కిషన్‌రెడ్డి, రాజం, రాము, గాజుల రాజరెడ్డి, మూటపల్లి లింగారెడ్డి, ఎలాల సోమరెడ్డి, ఎర్ర భూమయ్య, కొమ్ముల శంకర్, పూండ్ర సోమారెడ్డి, బద్దం శేఖర్‌రెడ్డి, అడవాల రాజన్న, గోపి, రాములు, అమృత రాజు, ఒడ్డే భూమన్న, ఎలాల దశరథం, గంగారెడ్డి, రఫీ, కాశవతుల బచ్చుయ్య, ఆకుతోట రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నేతలు

<u>మెట్‌పల్లి - ప్రభాతవార్త :</u>




పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు గత కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా పట్టణంలోని ఆయన నివాసంలో డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, ఎంపి రాజ్యసభ సభ్యుడు కెఆర్ సురేష్‌రెడ్డి, ఆర్టీసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌లు శనివారం కొమొరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సభాపతిగా ఉన్నప్పుడు కొమొరెడ్డి రాములు శాసన సభ్యులుగా కొనసాగి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ సమస్యలపైన శాసనసభలో గాని చాలా పెద్దున ఎత్తున పోరాటానికి దిగారాని పదవిలో లేని సమయంలో సైతం ప్రజల వద్దనే ఉంటూ ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాలను వారి అవసరాలను తీరుస్తూ, ఇటు న్యాయవాది వృత్తిలో సైతం హైకోర్టు సుప్రీంకోర్టులో ప్రజలకు న్యాయం జరిగేలా వాదిస్తూ ప్రజల సమస్యలు తీర్చే వాడని అనుక్షణం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచే వారాని అత్యున్నత శక్తిగా ఈ ప్రాంతంలో కొమొరెడ్డి రాములు ఉండే వారాని అటువంటి నాయకుని కొల్పోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. అలాగే రాములు సతీమణి జ్యోతక్కతో కూడా శాసన సభ్యుడిగా పని చేశామని గుర్తుకు చేశారు. ఈ సందర్భంగా వారి కుమారులను, కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు.

## సబ్బండ వర్గాలకు సిఎం కేసీఆర్ అండ

**-- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



సబ్బండ వర్గాలకు సిఎం కేసీఆర్ అండ నిలుస్తు న్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తెలి పారు. శనివారం మండ లం లోని రెడ్డిపల్లి, బ్రాహ్మ ణపల్లి, మల్లన్నపల్లి, ఘన్ము కుల, బొంతుపల్లి, గంగారం గ్రామాల్లో ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంటింటికి పాడి కౌశిక్ అన్న కార్యక్రమం పేరుతో ఆయనే స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..... ఆడబిడ్డలకు మేనమామలా సిఎం కేసీఆర్ మారారని, వివాహం అయిన వెంటనే కట్నంగా రూ. లక్ష నూట పదహార్లు స్వయంగా అందజేస్తున్నారని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలను నేరుగా మన రాష్ట్రంలో సిఎం కేసీఆర్ అండగా నిలబడాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో తనకు అండగా నిలబడి ఎమ్మెల్యేగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మావురపు విజయ్ భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి నాగిడి సంజీవ రెడ్డి, మండల అధ్యక్షులు కాసం వీరా రెడ్డి, సర్పంచులు పోతుల నర్స య్యా, జున్నుతుల సునీత మల్లారెడ్డి, చదువు లక్ష్మి మహేందర్ రెడ్డి, పింగిళి కోమల్ రెడ్డి, ఎంపిటిసిలు ఒడ్డేపల్లి లక్ష్మి భూమయ్యా, చదువు స్వరూప నర్సింహా రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు చెక్కబండి శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి మధుసూదన్ రెడ్డి, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, జున్నుతుల జనార్ధన్ రెడ్డి, అడిగొప్పుల సత్యనారాయణ, నల్ల కొండాల్ రెడ్డి, మాడ రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన రాజయ్యా, పైడిమల్ల శ్రీనివాస్, ఉగ్గి సమ్మయ్యా పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్

<u>ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :</u>



మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి గాంధారి శ్రీకాంత్ విద్యుత్ మరమ్మత్తులు పనిచేస్తుండగా గాయాలపాలవ్వగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఫ్రెండ్స్ వేల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 25కెజి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్‌గౌడ్, చాట్ల గణేష్, బారిశెట్టి రాంప్రసాద్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లారీల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**- ముగ్గురిపై కేసు నమోదు**

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త.</u>



గత పది రోజుల క్రితం ఎంఎల్ఎస్‌లో 766 క్వింటాళ్ల రేషన్ బియ్యం తేడా ఉందని జిల్లా అధికారులు స్థానిక పిఎస్‌లో ఫిర్యాదు ఇచ్చారని, దీనిపై లోతుగా విచారణ జరుపగా, రెండు లారీల బియ్యం గోదాం డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కదంబాపూర్‌కు చెందిన రేషన్ డీలర్ కొమ్ము ఓదెలు, గోదాం ఇన్‌ఛార్జి వెంకట్ రాజంలు కలిసి ఇతరులకు అమ్ముకున్నట్లు నిర్ధారణ అయ్యిందని సిఐ ఇంద్ర సేనా రెడ్డి అన్నారు. లోతుగా విచారణ జరుపుతున్న క్రమంలో ముగ్గురు తిరిగి బియ్యాన్ని శనివారం రోజున ఎంఎల్ఎస్ పాయింట్‌లో దించే ప్రయత్నం చేసే క్రమంలో సిఐ ఇంద్ర సేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఉపేందర్ రావు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రెండు లారీలరేషన్ బియ్యాన్ని పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. దాదాపు 472 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. ఇంకా కొంత మంది ఇందులో ఉన్నారని, లోతుగా విచారిస్తామని ఎంత పెద్ద వ్యక్తులు, వ్యాపారస్తులు ఉన్నప్పటికి కూడా వదలమని విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని అన్నారు. సిఐ వెంట ఎస్ఐ ఉపేందర్ రావు ఉన్నారు.

## గోదావరి జలాలు విడుదల చేయాలని వినూత్న నిరసన

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>



రుద్రంగి మండలానికి శ్రీపాద గోదావరి జలాలను విడుదల చేయాలని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో వినూత్న నిరసన చేపట్టారు. ధ్వంసమైన ఎల్లంపల్లి పైప్‌లైననకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రుద్రంగి గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామశాఖ అద్యక్షుడు సామ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రానికి ఎల్లంపల్లి నీళ్ల ఇచ్చే ప్రధానమైన పైప్‌లైన్ ధ్వంసమై రెండేళ్ల అవుతున్నా కనీసం మరమ్మతులు చేపట్టకుండా రుద్రంగి మంలానికి ఎల్లంపల్లి నీళ్ల ఇచ్చామని అధికార పార్టీ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. వెంటనే పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి ఖరీఫ్ అయిన నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమంత్ రాజిరెడ్డి, పొద్దుపొడుపు గంగాధర్, సామ సంతోష్, భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో కొండగట్టు అంజన్న జయంతి ఆదాయం

**-- రూ. కోటి 46 లక్షలు**

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>



పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 4 నుండి 7 వరకు జరిగిన చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని శనివారం అధికారులు లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయంలో వివిధ రకాల టికెట్లు, ప్రత్యేక దర్శనాలు ద్వారా రికార్డు స్థాయిలో స్థాయిలో రూ. ఒక కోటి 46 లక్షల 65,444 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కేశఖండనం లో టికెట్లు, స్వాముల దీక్షల విరమణ టికెట్ల ద్వారా రూ. 12 లక్షల 4800, స్వాముల దీక్ష విరమణ టికెట్ల ద్వారా 35 లక్షల 83,000, ప్రత్యేక దర్శనం ద్వారా 11 లక్షల 65,400, లడ్డూల అమ్మకం ద్వారా రూ. 71 లక్షల 92,700, పులిహోర అమ్మకం ద్వారా రూ. 14 లక్షల 19,575 ఆదాయం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

# రాజకీయ భవిష్యత్ కల్పించిన కుటుంబంపై విమర్శలు చేయడం తగదు

**- జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య**

ముత్తారం, ప్రభాతవార్త.



రాజకీయ భవిష్యత్ కల్పించిన దుద్దిళ్ల కుటుంబంపై జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శలు చేయడం తగని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య అన్నారు. శనివారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకప్పుడు కాంగ్రెస్‌లో కార్యకర్త స్థాయిలో ఉన్న ప్రస్తుత జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు అప్పటి మాజీ స్పీకర్ దివంగత శ్రీపాద రావు అవకాశం కల్పిస్తేనే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాడన్న విషయాన్ని మరిచిపోవద్దని ఆయనకు హితవు పలికారు. కార్యకర్త స్థాయి నుంచి ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిగా ఎదిగింది కాంగ్రెస్ లోనేనన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పుడు అది మరిచి స్వర్గీయ శ్రీపాద రావును, ప్రస్తుత మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబును, వారి కుటుంబాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని అన్నారు. రానున్న ఎన్నికల్లో మంథని నియోజక వర్గం గెలుపు కోసమే జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ బహుజన వాదాన్ని ఎత్తుకున్నారని, ఆయన ఉత్తుతి బహుజన వాదని అన్నారు. ఎన్నికల్లో గెలవాలంటే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడితేనే ప్రజలు ఆదరిస్తారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, అలా కాదని ప్రజలను రెచ్చగొట్టి విడదీసి పాలించే విధానాన్ని అవలంబిస్తే గతంలో పట్టిన వారి గతే జడ్పి చైర్మన్‌కు పడుతుందని అన్నారు. మరోసారి దుద్దిళ్ల కుటుంబంపై ఆరోపణలు, విమర్శలకు దిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గాదం శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి, పేరాల వెంకటయ్య, అల్లం సంపత్, నాగరాజు ఉన్నారు.

## మోడీ పర్యటనకు వ్యతిరేకంగా సిపిఎం నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త.




ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. డిమాండ్లతో కూడిన ప్లేకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా రాష్ట్ర విభజన హామీల అమలులో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మోడీ తెలంగాణ పట్ల తన వివక్ష పూరిత పద్ధతిని మానుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాల అధినేతలు అప్రజాస్వామికంగా, నియంతృత్వంగా వ్యవహరించడాన్ని నిరసిస్తున్నామని, ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం తన తప్పుడు పద్ధతిని మానుకొని, తెలంగాణ రాష్ట్రం పట్ల అనుసరిస్తున్న వివక్ష పూరిత వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.జ్యోతి, సీపల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, నాయకులు మోదంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, మల్లారపు కొమురయ్య, నవీన్, చందు తదితరులున్నారు.

## సెమినార్‌లో ప్రసంగించిన హెచ్‌ఎంఎస్ నేత రియాజ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ ఐఐటిలో శనివారం కార్మికుల సమస్యలు-సవాళ్లు- పరిష్కారాలు అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస పరిధిలోని జెటిఆర్‌సి వర్క్‌షాప్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ పాల్గొని ప్రసంగించారు. కార్మిక సమస్యలపై, సవాళ్లు, వాటి పరిష్కారం ఆయన తన సలహాలు, సూచనలు ఇస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు. తన ప్రసంగం ఇచ్చిన సలహాలు, సూచనలుపై చిత్తశుద్ధితో దృష్టి సారించి పరిష్కరాలను కనుగొంటే నిత్య నూతన పారిశ్రామిక ప్రగతి, తద్వారా కార్మికర ప్రగతిని సాధించవచ్చని రియాజ్ తెలిపారు. తన ప్రసంగంతో హెచ్‌ఎంఎస్ నేత రియాజ్ ప్రశంసలు అందుకున్నారు.

## అన్ని మతాల పవిత్ర గ్రంథాలను పరస్పరం గౌరవించుకోవాలి

**- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




అన్ని మతాల పవిత్ర గ్రంథాలను పరస్పరం గౌరవించుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అన్నారు. రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ఐటిఐ సభ ప్రాంగణంలో శనివారం పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్టియన్ల సంక్షేమానికి, అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాగా గుడ్ ఫ్రైడే శుభ శుక్రవారం, ఈస్టర్ పండుగలను పురస్కరించుకొని జిల్లాలోని క్రిస్టియన్ సంఘాలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పాస్టర్స్ ప్రవీణ్, ప్రభు, సుధీర్, వి.డేవిడ్, కృపాకర్, సురేష్, పేతురు, నేలమ్మా, అశోక్, ఏలియా, డానియేలు, షేడ్రాక్ తదితరులున్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన జిఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సింగరేణి ఆర్జీ 1 నూతన జిఎం చింతల శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. బంగ్లాస్ ఏరియాలోని ఇల్లందు గెస్ట్‌హౌస్‌లో మంత్రిని ఆయన కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.




## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని 5వ వార్డులో జనరల్ ఫండ్ 2.3లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం పనులను శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, వార్డు కౌన్సెలర్ రమాదేవి శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డిని వార్డు కౌన్సెలర్ రమాదేవి శ్రీధర్ సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, షాహిదా సాబీర్ ఖాన్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలున్నారు.

## నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రేఖా సాగర్ ఐవిఎఫ్ రీసెర్ చ్ సెంటర్ కరీంనగర్ వారి సౌజన్యంతో పెద్దపల్లి పట్టణంలో నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ ఆసుపత్రిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కరీంనగర్ రేఖా సాగర్ ఐవిఎఫ్ రిసెర్చ్ సెంటర్ వైద్య నిపుణులు ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ రేఖారాణి, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎన్.భవ్యలు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్, ఉచిత ఓపి కన్సల్టేషన్, ఉచిత కౌన్సెలిర్ నిర్వహించే ఈ క్యాంప్‌లో పెద్దపల్లి మండలంలోని పిల్లలు లేని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు. పూర్తి వివరాలకు 9490704277, 7416405277 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని అన్నారు.

## వృద్ధునికి వీల్ చైర్ అందజేసిన అల్లం దంపతులు


సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన వృద్ధుడు కల్లెపల్లి రాజయ్య గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న సుల్తానాబాద్‌కు చెందిన రిటైర్డు ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ శనివారం వీల్ చైర్ అందజేశారు. మాట్లాడుతూ క్యాన్సర్‌తో బాధ పడుతున్న కల్లెపల్లి రాజయ్యకు ధైర్యం చెప్పి, అండగా ఉంటామని వీల్ చైర్‌తోపాటు వైద్య ఖర్చులకు వెయ్యి రూపాయలను ప్రతి నెల ఇస్తామని హామీ ఇచ్చారు. సహాయం చేసిన అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి దంపతులకు రాజయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ సంకల్పన ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్, కల్లెపల్లి దేవేందర్, గాలిపల్లి రాజమల్లు, దేశెట్టి రమేష్, కల్లెపల్లి శంకర్, చంద్రయ్య, నంబయ్య, సాయి, వీరయ్య తదితరులున్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కంటి వెలుగు

- యాభై రోజుల్లో లక్ష 85వేల 531 కంటి పరీక్షలు







**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయి.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాటి నుండి నేటి వరకు లక్ష 85వేల531 మందికి పరీక్షలు నిర్వహిస్తు అవసరమైన మందులు, కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందని జిల్లా వైద్యధికారి సుమాన్ మోహన్ తెలిపారు.జిల్లాలో 26 టీంలుగా క్షేత్ర స్థాయిలో కంటి వెలుగు శిబిరాలు ప్రతి గ్రామంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ సూచనలతో ప్రజాప్రతి నిధులు,అధికారులు ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ క్యాంపులు నిర్వహణకు అవసరమైన ఏర్పాటు చేస్తున్నారు. శిబిరలలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ఇప్పటి వరకు కంటి పరీక్షల సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతల్లో 21, సిరిసిల్ల పట్టణంలో 3, వేములవాడ పట్టణంలో 2 టీంలుగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. .30వేల 743 మందికి ఉచితంగా కంటి అద్దలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.25 వేల 285 మందికి పాయింట్ కళ్ల అద్దలు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని వైద్యులు తెలిపారు.

**వంద రోజుల్లో 4లక్షల 22 వేల 183 మందికి...:** జిల్లాలోని 255 గ్రామాలు,సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలోని 67 వార్డులల్లో మొత్తం 322 హాబిటేషన్ కంటి వెలుగు కార్యక్రమం కింద ముందస్తు షెడ్యూల్ ప్రకారం పేజీల వారీగా శిబిరాలు ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు పైబడిన 4లక్షల 22 182 మందికి కంటి పరీక్షలు చేయాడానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అద్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 26 వైద్య బృందాలు పని చేస్తున్నాయని వారంలో ఐదు రోజుల్లో శని,ఆదివారం మినహా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

**శిబిరాలకు విశేష స్పందన..:** శిబిరానికి వచ్చిన ప్రతి వ్యక్తి వివరాలను డిఈవో ఏఎన్ఎంలు ట్యాబ్ల ద్వారా ఎప్పటికప్పుడు డేటా నమోదు చేస్తున్నారని అన్నారు. దూర దృష్టి దగ్గరి దృష్టికి సంబంధించిన పరీక్షలు చేస్తున్నారని అన్నారు. కంట్లో శుక్లాలు ఉన్నాయా,ఇన్ఫెక్షన్లు ఉన్నాయా అనే విషయాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ శుక్లాలు ఉంటే ఆప్టోమెట్రిస్ట్ అద్వర్యంలో కంప్యూటర్ పరీక్షలు చేస్తున్నారు. సాధారణ దృష్టి లోపాలను గుర్తిస్తే అక్కడికక్కడే రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగిందన్నారు.జనవరి 19 నుండి జూన్ 15 వరకు .జిల్లాలో అన్ని గ్రామాలు పట్టణాల్లో అన్ని వార్డులలో శిబిరాలు నిర్వహణకు ప్రణాళికలు రుపొందించారు.వైద్యశిబిరాల నిర్వహణపై ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది అన్నారు.

# ఎల్లంపల్లి పూర్తితో నియోజకవర్గంలో 55 వేల ఎకరాలకు సాగునీరు

- లక్షలాది రైతులకు పండుగలా వ్యవసాయం

**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం వల్లనే వేములవాడ నియోజకవర్గంలో 55 వేల ఎకరాలకు సాగునీరు అంది లక్షలాది రైతులకు వ్యవసాయం ఒక పండుగలా మారిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అబ్జర్వర్ బసవరాజు సారయ్య అన్నారు. వేములవాడ రూరల్ మండలంలో 1500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులతో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బసవరాజు సారయ్య మాట్లాడుతూ తెలంగాణను ఎలాగైతే అలుపులేని పోరాటం చేసి సాధించుకున్నామో అలాగే బంగారు తెలంగాణ వైపు దూసుకెళ్తున్న సమయంలో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ను కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఎమ్మెల్యే రమేష్బాబు మాట్లాడుతూ ఆనాడు కరువు ప్రాంతంగా ఉన్న ప్రాంతం నేడు తెలంగాణ వచ్చిన తర్వాత 800 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తిచేసి నియోజకవర్గంలో 55 వేల ఎకరాలకు సాగునీరు అందించింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. నిజం గడప దాటేలోపు అబద్ధం ప్రపంచం చుట్టి వచ్చే పరిస్థితి ఉన్నది ఇప్పుడు కాబట్టి అబద్దాలను నమ్మకుండా నిజాలను హేతుబద్ధంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనదే అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం ఏ బీజేపీ రాష్ట్రాల్ల జరుగుతున్నాయా ? నిజమైన దేశభక్తి పార్టీలు కేంద్ర ప్రభుత్వ గుత్త పెట్టుబడీదారి ప్రభుత్వాన్ని మట్టుబెట్టాలని, కేటీఆర్ సూచనల మేరకు సోషల్ మీడియాని బలోపేతం చెద్దామన్నారు. ఇది ఒక ఎమ్మెల్యే ఎన్నికలు మాత్రమే కాదని వెంటనే సర్పంచ్, ఎంపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని ఇది ఎన్నికల సంవత్సరం అన్నారు. వచ్చే అన్ని ఎన్నికల్లో మన పార్టీ అద్భుతమైన విజయాలు సాధించబోతుందని మరలా మూడోసారి కేసీఆర్ని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. పవర్లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగస్వాములను చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే అయిపోయిన పెండ్లిక సప్పుడు చేసేందుకు వస్తుంది మోదీ అని ఎద్దేవా చేశారు. దశాబ్దాల కళ నెరవేర్చిన మహానుభావులు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. చేనేత కార్మికులకు గౌరవం కల్పించింది ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు వస్తుందని బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ పార్టీ అని ముఖ్యమంత్రి కేసీఆర్కి ప్రజలందరూ అండగా ఉండాలన్నారు.సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజాప్రతినిదులు అందరితో కలిసికట్టుగా పనిచేసి మళ్లీ కేసీఆర్ని ముఖ్యమంత్రిని చేసేందుకు కృషిచేస్తూ మన ప్రాంతంలో ఉన్న కరెంటు సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పనిచేస్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్న ఇతర పార్టీలు అబద్దాలను ప్రచారం చేస్తున్న పార్టీలకు ధీటుగా మనం చేసిన సంక్షేమ కార్యక్రమాలను చెప్పవలసిన అవసరం మనపై ఉందన్నారు. జడ్పీటీసీ యేష వాణి మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణను తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్కు మన పూర్తి మద్దతు నిలిచి తోడుగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సెస్ డైరెక్టర్ దేవరాజం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ హన్మాండ్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి సభ్యులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మండలంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటన

- అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ
- దోపిడీ దొంగలను తరిమికొట్టి బహుజన రాజ్యం సాధించుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**తంగళపల్లి, ప్రభాతవార్త:** తంగళపల్లి మండలంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం పర్యటించారు. ఈ మేరకు ఓబులాపూర్, రాళ్లపేట గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించి, మహనీయునికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రాళ్లపేటలో ఏర్పాటు చేసిన సభలో బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టమంటే బానిసత్వంను దూరం చేసుకోవడమే అని పేర్కొన్నారు. మనందరి కోసం బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాశాడని అన్నారు. గర్భంలోనే భ్రూణహత్యలు చేస్తుంటే ఆ విగ్రహం ఆడుగుతుందని అన్నారు. మానేరులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులకు అంబేద్కర్ విగ్రహాన్ని చూస్తే గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలిపారు. విగ్రహాలు పెట్టగానే కాదు ఆశయానికి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దోపిడీ దొంగలను తరిమికొట్టి, బహుజన రాజ్యం సాధించుకోవాలని ప్రజలకు సూచించారు. ఓట్లు వచ్చేసరికి మనమే వాళ్లు ఇచ్చే 2000 నోట్లకు, మందుకు లొంగిపోతున్నామని అలా అమ్ముడు పోవద్దని అన్నారు. ఓటు వేసే ముందు మన హక్కులను నెరవేర్చుతారా అని లేదా మనం చర్చ పెట్టుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కొక్క ఉద్యోగానికి లక్షల రూపాలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. 125 ఫీట్ల విగ్రహాలు పెడితే మన హక్కులు సాధించినట్టేనా అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్హౌస్కు కరెంటు కట్ చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రాజ్యాధికార సాధనతోనే బహుజన బతుకులు మారుతాయని అన్నారు. అనంతరం బీఎస్పీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ కుమార్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు ఎనగందుల వెంకన్న, అంకని భాను, జిల్లా కార్యదర్శులు మధుకర్, కోడూరి బాల్లింగం, మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెలి మెడిసిన్ ద్వారా నేత్రల పరీక్షలు

- మధ్యప్రదేశ్ సమాచార శాఖ కమీషనర్ పరికిపండ్ల నరహరి

**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని బసంతనగర్లో ఆలయ ఫౌండేషన్, శంకర్ విజన్ నేతృత్వంలో సోమవారం నుంచి కంటి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని మధ్యప్రదేశ్ సమాచార శాఖ కమీషనర్ పరికిపండ్ల నరహరి శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడుగా తాజాగా కంటి వైద్య సేవలను కూడా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఆలయ ఫౌండేషన్ ద్వారా కృత్రిమ అవయవాలు అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ తరువాత బసంతనగర్లోనే శంకర్ ఐ విజన్ ద్వారా వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరు కేంద్రంగా అంతర్జాతీయంగా శంకర్ ఐ విజన్ కంటి సేవలను అందిస్తున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ సేవలు అందరికీ ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. బసంతనగర్ కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని హైదరాబాద్కు తరలించి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కంటి పొర నుంచి మొదలు కొని అత్యంత విలువైన శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని నరహరి పేర్కొన్నారు. ముఖ్యంగా టెలి మెడిసిన్ ద్వారా నేత్ర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బసంతనగర్ ఆసుపత్రి పరీక్ష కేంద్రంలో కూర్చొని ఉండగా, దేశం నలుమూలల్లో ఉన్నటువంటి శంకర్ ఐ విజన్ నేత్ర వైద్య నిపుణులు కంప్యూటర్ ద్వారా బాధితుని కంటి సమస్యను గుర్తించడం జరుగుతుందని ఆయన అన్నారు. సోమవారం జరిగే ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రాష్ట్ర మంత్రి వర్యులు హరీష్ రావు, పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్తోపాటు జానపద కళాకారిని మంగ్లీ హాజరు కానున్నారని ఆయన వివరించారు. విలేకరుల సమావేశంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు మల్క రామస్వామి, పుప్పాల దయానంద్ పాల్గొన్నారు.



# దసరా చిత్ర దర్శకున్ని అభినందించిన జిఎం

**యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:** దసరా సినిమా చిత్ర దర్శకుడు ఓదెల శ్రీకాంత్ను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్లో జిఎం ఎ.మనోహర్ శాలువా కప్పి, అభినందనలు తెలిపారు. సింగరేణి నేపథ్యంలో ఉండి సినీ పరిశ్రమలలో భారీ విజయాన్ని సాధించిన శ్రీకాంత్ మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం వర్క్షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీ క్రిష్ణ, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, ఎస్టేట్స్ అధికారి సునీత తదితరులున్నారు.



# ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూడడమే సిఎం కేసీఆర్ లక్ష్యం

- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూడడమే సిఎం కేసీఆర్ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లో శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారు. స్వయంగా ఆయనే లబ్ధిదారులకు స్వయంగా ఆయనే లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి శాలువాలతో సన్మానించి చెక్కులు అందజేశారు. తెలంగాణ సిఎం కేసీఆర్ మీ ఇంటికి వెళ్ళి కళ్యాణ లక్ష్మీ చెక్కులు మీకు ఇచ్చిరమ్మని మీ ఇంటికి నన్ను పంపించారని లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడి శాలువాలు కప్పి స్వీట్లు తినిపించి చెక్కులు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని సిఎం కేసీఆర్ ను నన్ను యాది పెట్టుకుని అండగా నిలవాలని లబ్ధిదారులను ఆయన కోరారు. లబ్ధిదారులు సంతోషించి సిఎం కేసీఆర్ మాకు పెద్దన్న అని మీరు చిన్నన్న అని ఎల్లప్పుడు మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో కాలినడకన తిరుగుతూ అక్క, చెల్లి, అమ్మ, తాత, అన్న, తమ్ముడు అని ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజల బాగోగులు తెలుసుకుంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. అక్కడికక్కడే పరిష్కారం కానీ సమస్యలను తప్పకుడా నేరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు వార్డులలో తిరుగుతూ కనబడిన ముసలి వారితో తాత, అవ్వ, నీకు పింఛన్ వస్తుందా ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అంటూ అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను అదుకుంటున్నారని అన్నారు. సిఎం కేసీఆర్ ఆడబిడ్డలకు మేనమామల పేదింటి బిడ్డల వివాహానికి ఒక లక్ష 116 రూపాయలు అందించి అండగా నిలిచి ఆదుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, గ్రామ సర్పంచులు కనపర్తి వంశీధర్ రావు, ఇల్లందుల అన్నపూర్ణ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, శ్రీపతి నరేష్ గౌడ్, దేశిని రాధా సదానందం, గాజుల భాస్కర్, ఆర్ఐ సంతోష్, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు కాలినడకన వచ్చే

# భక్తులకు రేడియం స్టిక్కర్లు





**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా మల్యాల ఎస్ఐ మంద చిరంజీవి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు చిన్న హనుమాన్ జయంతి నుండి పెద్ద హనుమాన్ జయంతి వరకు 41 రోజులు కూడా కొండగట్టు ఆలయానికి పాదయాత్ర ద్వారా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రాత్రివేళలో దీక్ష స్వాములకు, భక్తులకు రోడ్డు ప్రమాదాల పాలుకాకుండా వినూత్నంగా రేడియం స్టిక్కర్లు ను అందజేస్తున్నారు. కరీంనగర్, జగిత్యాల ప్రధాన మార్గంలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో దీక్ష స్వాములు సాయంత్రం నుండి రాత్రి వేళలో కొండపైకి చేరేందుకు కాలినడకన బయలుదేరే వారందరికి ఈ రేడియం స్టిక్కర్లు అందిస్తున్నారు. దీనివల్ల రాత్రి వేళలో వాహనదారులతో పాటు రేడియం స్టిక్కర్ల వలన రోడ్డు పై వెళ్తున్న భక్తులకు రక్షణగా ఉంటుందని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలులో మంథని మండలం బేష్

- జిల్లాలో అన్ని మండలాలకు ఆదర్శంగా నిలుస్తున్న వైనం
- ఎంపిడివో రమేష్ కృషి అభినందనీయం






**మంథని - ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను జిల్లాలోనే అతిపెద్ద మండలమైన మంథని మండలంలోని అన్ని గ్రామాల్లో తూ చా తప్పకుండా అమలు చేస్తూ వాటి ఫలితాను ఆయా గ్రామాల ప్రజలకు అందించే విధంగా చూస్తూ గ్రామాల్లో ప్రజా ప్రతినిదులకు అధికారులకు మద్య సమన్వయం చేస్తూ ఏలాంటి సమస్యలు రాకుండా మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ది పథంలోకి తీసుకెళ్లటంలో మండల పరిషత్తు అభివృద్ది అధికారి రమేష్ తనవంతుగా కృషిచేస్తున్నాడు. మంథని మండలంలోని 34 గ్రామపంచాయతీల్లో నర్సరీల పెంపకం, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, హరితహారం, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్‌షెడ్లు, ఉపాధిహామి పథకంతో పాటు పలు అభివృద్ది పనులను శరవేగంగా జరిగేవిధంగా నిత్యం పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేస్తున్నారు. వీటిలో భాగంగా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు గాను 34 గ్రామపంచాయతీల్లో నర్సరీలను ఏర్పాటు చేశారు. ప్రతినర్సరీలో 10వేల చొప్పున 3,40,000 మొక్కలను పెంచటానికి ప్రతిపాదనలు చేయగా వాటిలో 62శాతం పూర్తి చేశారు. అదేవిదంగా గ్రామాల్లో విద్యార్థులకు, యువకుల కోసం క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేయాలనే ప్రభుత్వసంకల్పంలో భాగంగా మండలంలోని 34 గ్రామపంచాయతీల్లో క్రీడాప్రాంగణాలను అన్ని సౌకర్యములతో ఏర్పాటు చేశారు. హరితహారంలో భాగంగా 2022-23వ సంవత్సరంలో మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో అవెన్యూ, మల్టీ లేయర్, కమ్యూనిటీ,బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో 2,20,901 మొక్కలను నాటగా వాటిలో 99శాతం మొక్కలను బతికించారు. అదేవిధంగా వైకుంఠదామాలు ఏర్పాటు కూడ మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తి చేశారు. ఈ వైకుంఠదామాలను ఏర్పాటు చేసే క్రమంలో కొన్ని గ్రామాల్లో వివాదాలు రాగా వాటిని మండల అభివృద్ది అధికారి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను పాటించటంతో అందరు ఆరోగ్యంగా ఉంటారని భావించిన ప్రభుత్వం చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణంలో అన్ని గ్రామాల్లో షెడ్ల నిర్మాణాలు పూర్తి చేసి తడిచెత్త పొడి చెత్త వేరుచేస్తున్నారు. ఇక ఉపాధిహామి పనుల్లో మండలం పరిధిలో జిల్లాలోనే అత్యధికంగా పనులు చేపట్టారు. దీనితో కూలీలకు ఉపాధి అవకాశాలు మొండుగా లభిస్తున్నాయి. మండలంలో 2022-23 సంవత్సరంలో 34 గ్రామపంచాయితీల్లో పని కోరిన 7,290 కుటుంబాలకు సంబంధించి 11,824 మంది లబ్దిదారులకు 3,83,418 పనిదినాలుగా కల్పించి వారికి రూ.738.12 లక్షలను కూలీలకు చెల్లించటం జరిగింది అదేవిధంగా 219కుటుంబాలకు వందరోజులు పని కల్పించారు. ఇదిలా ఉండగా మండలంలో ప్రతివారం క్షేత్రస్థాయి సిబ్బందికి వారి సహాయకులకు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ది పనులపైన సమీక్షా సమావేశాలు నిర్వహించటంతో పాటు అవసరమైతే జరుగుతు న్న పనులను స్వయంగా అధికారులతో కలసి పర్యవేక్షణ చేయటంతో గ్రామాల్లో పనులు మరింత వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఇదిలా ఉండగా స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో బాగంగా కేంద్ర ప్రభుత్వం 9.8.22 నుండి 21.8.22 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో వజ్రోత్సవ వేడుకల గురించి ప్రజలకు వివరించటంతో పాటు ప్రతి ఇంటిపై జాతీయజెండా ఎగురవేసేవిధంగా చూడటం జరిగింది. దీనితో పాటు ఫ్రీడం రన్, గ్రామాల్లో ముగ్గుల పోటీలు, జానపద కళాకారులతో ప్రదర్శనలు, గ్రామసభలు, రక్తదాన శిబిరాలు మొదలైనవి నిర్వహించిన వాటిలో ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయటంలో సఫలీకృతులైనారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో వరదలు వచ్చిన సందర్భంలో గోదావరి, మానేరు వరదల్లో ప్రజలు చిక్కుకున్న సమయంలో వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా రెవెన్యూ, పోలీసు శాఖ, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో పునరావాసంతో పాటు బాధితులకు మంచినీరు, ఆహారం, దుప్పట్లు ఇతర నిత్యావసర వస్తువులను అందించి వారికి అండగా నిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వార స్టడీ ప్రోగ్రాం కింద మంథని మండలం నాగారం గ్రామంలో ఆల్‌ఇండియా సర్వీసెస్ అధికారులు 4.3.23 నుండి 10.3.23 వరకు అధికారులు ఉండగా వారికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అమలు చేస్తున్న తీరును రికార్డుల నిర్వాహణ, సమస్యలు వాటి పరిష్కార మార్గాల గురించి వారికి దగ్గరుండి అవగాహన కల్పించారు. జిల్లాలోనే అతిపెద్ద మండలమైన మంథని మండలంలో ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ అభివృద్ది పనులను వేగవంతం చేయటంతో పాటు మండలాన్ని జిల్లాలో ఇతర మండలాలకు ఆదర్శంగా తీసుకు రావటానికి నిరంతరం కృషి చేస్తున్న ఎంపిడివో రమేష్ ఉత్తమ ఎంపిడివో అవార్డుకు ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డుఅందుకున్నాడు. కాగా మంథని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది పథంలోకి తీసుకెళ్లటానికి చేస్తున్న ఎంపిడివో కృషిని పలువురు అభినందిస్తున్నారు.



## జగిత్యాలను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

- జగిత్యాల జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా జగిత్యాలను తీర్చిదిద్దుదామని జగిత్యాల జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ సోదరుడు ప్రదీప్ జగిత్యాల పట్టణంలోని సాయిబాబా ఆలయ ప్రాంతంలో జ్యూట్ బ్యాగ్ కేంద్రాన్ని నెలకొల్పగా జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగును వాడి ప్లాస్టిక్‌ను తగ్గించాలని అన్నారు. జెడ్పి చైర్‌పర్సన్ వెంట వెల్దుర్తి సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతి గ్రామంలో డ్రైవర్స్‌కు రెస్ట్ రూం ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో డ్రైవర్స్‌కు రెస్ట్ రూం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం పంక్షన్ హాల్‌లో డ్రైవర్ భీమా పాలసీ కార్డుల పంపిణీ కేకే మహేందర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ కనీసం టాక్స్‌లు కట్టలేని పరిస్థితులో ఉన్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకో లేదని అన్నారు.డ్రైవర్స్ భీమా కుటుంబాలకు ధీమా ఇవ్వడం జరుగుతందని అన్నారు.ప్రతి గ్రామంలో ఆటో డ్రైవర్స్‌కు అడ్డ లేక ఎంతో ఇబ్బందుల పడుతున్నారని అన్నారు. సిరిసిల్లలో అడ్డ కొరకు డబ్బును ఏర్పాటు చేయాడానికి కృషి చేస్తాన్ని కేకే తెలిపారు.ప్రవేటు ఆటో డ్రైవర్స్‌కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.గతంలో చదువు రానివారు డ్రైవర్స్‌గా ఉన్నారు కాని ఇప్పుడు పిజిలు చేసి డ్రైవర్స్ వృత్తిలో కొనసాగడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిరుద్యోగ సమస్య ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ సహాయం లేకుండా భీమ కల్పించడం ఎంతో సంతోషకరం అన్నారు.800 మందికి భీమా కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సేవ టాక్సీ అల్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అనిల్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు సంపత్, గణపతి, రమేష్, సంతోష్, దుర్గా ప్రసాద్, దశరథం, శ్రీనివాస్, శంకరన్న, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు నాగుల సత్యనారయణ, అకుల బాల్‌రాజ్,చోప్పదండి ప్రకాష్, ఎల్లప్ప, రాజు ,మల్లేశం, భూపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

- ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, పిల్లలు ఖచ్చితంగా తీసుకోవాలి
- ఎంపీపీ పడగల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీటీసీ పూర్మాని మంజుల, ఎంపీపీ పడగల మానసలు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, పిల్లలు ఖచ్చితంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పూర్మాని మంజుల లింగారెడ్డి, ఎంపిపి పడగల మానస రాజు, సర్పంచులు అంకారపు అనిత రవీందర్, గణప శివజ్యోతి, మంజుల, వైస్ ఎం పీపీ జంగిటి అంజయ్య, సిడిపివో అలేఖ్య, సూపర్‌వైజర్ సుస్మిత, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మోర నిర్మల, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు.

# ఓసీల కార్పొరేషన్ను తక్షణమే ఏర్పాటు చేయాలి

సిద్దిపేటలో జరిగే దీక్షకు జెఎసి సంపూర్ణ మద్దతు
ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు
పోలాడి రామారావు



మానకొండూర్, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ 2018 అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు, హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల కునుగుణంగా రెడ్డి, వైశ్య కులాలల్లోని పేదల సంక్షేమం కొరకు ఇతర ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కొరకు ప్రత్యే కార్పొరేషన్లను తక్షణమే ఏర్పాటు చేయాలని ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జతీయ అధ్యక్షుడు రైతు నాయకుడు పోలాడి రామారావు శనివారం ఒ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఓసి, రెడ్డి, ఆర్యవైశ్య సంఘాల జెఎసి రాష్ట్ర ప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి ంచిన సమావేశంలో రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రెడ్డి వైశ్య కులాలతోపాటు ఇతర ఓసి సామాజిక వర్గాల పేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక నిధులతో తక్షణమే ఓసిల కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఓసిల్లోని ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విదేశాల్లో చదువుల నిమిత్తం 25లక్షల రూపా యల ఆర్థిక సహాయం అందిం చాలని, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు గురుకులాలు ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ను ప్రక్షాళన చేసి పారదర్శకంగా ఎలాంటి లోపాలు లేకుండా ప్రకటించిన ఉద్యోగాల నియామకాలను వెంటనే భర్తీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకునేందుకు వీలుగా రైతులకు కల్పిస్తున్న 5లక్షల రూపాయల రైతుభీమా వయోపరిమితిని 59సంవత్సరాల నుండి 69సంవత్సరాలకు పెంచాలని, 50సంవత్సరాలు నిండిన అన్ని వర్గాల రైతులకు నెలకు 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయాన్ని ఉపాధిహామీ పథకంతో అనుసంధానం చేయాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను క్లస్టర్ల ప్రాతిపదిక కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా పరిగణించి ఆదుకోవాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రెడ్డి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 11న సిద్దిపేటలో నిర్వహించే నిరసన దీక్ష కు ఓసి జేఏసీ ఆధ్వర్యంలో మద్దతు పలుకుతామని పోలాడి రామారావు తెలిపారు.

## జ్యోతిబాపూలే జయంతి ఉత్సవ కమిటీ కోకన్వీనర్ల నియామకం



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ 11న ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే 197జయంతి ఉత్సవ కమిటీని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో జరిగింది. కమిటీ కోకన్వీనర్లుగా పట్టణానికి చెందిన యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి సాయిబాబా, రాష్ట్ర బీసీ నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, హరి అశోక్‌కుమార్, శ్రీహరి బ్రహ్మాండ, బెరి నరేష్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు మోడీ క్షమాపణ చెప్పాలి



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ వచ్చే నైతిక హక్కుల మోడీకి లేదని, విభజన హామీ అమలు చేయని మోడీ క్షమాపణ చెప్పాలని సీపీఐ నేత, ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగ్దానాలు రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరాకరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎన్నం రాధ, రాంబాబు, మహేష్, సమీర్, వంశీకృష్ణ, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా చౌకి రమేష్



కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని ట్రస్మా ఎన్నికలు స్థానిక గౌతమ్ హైస్కూల్ గౌరవాధ్యక్షుడు ఎం.ఎ.గఫార్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా చౌకి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కుడేల రాజేంద్రప్రసాద్, కోశాధికారిగా తంగళ్లపల్లి దీపక్, ఉపాధ్యక్షులుగా పిస్సంశెట్టి శ్రీధర్, గుజ్జేటి వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జావ నరేష్, స్పోర్ట్స్ కార్యదర్శి ఎం.ఎ.బారీ, కోర్ కమిటీ సభ్యులుగా తుమ్మనపలిల సత్యనారాయణ, బ్రహ్మన్నగారి శంకర్, బండి మహదేవ్, బాలాజీ దామోదర్‌ను ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడుతానని, ఎల్లవేళలా సభ్యులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి సభ్యుల సహకారంతో కృషి చేస్తానని, కోరుట్ల ట్రస్మాను ఉన్నత స్థానంలో నిలబెడతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిద్ధార్థ, రహీం, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ సెంటర్‌ను సందర్శించిన డీఎస్పీ



కోరుట్ల, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గల ఎస్సెస్సీ సెంటర్‌ను మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి సందర్శి ంచారు. ఈ సందర్భంగా సెంటర్‌లో కలియతిరిగి సెంటర్ లో గల ఏర్పాట్ల పరిశీలన, మాస్‌కాఫియింగ్, పేపర్ లీకేజీ వంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై సతీష్‌కుమార్, పోలీసు సిబ్బంది, సెంటర్ నిర్వాహకులున్నారు.

## మానకొండూర్ వాసికి ఉగాది పురస్కారం

నాగరాజుశర్మను పలువురి అభినందనలు



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ గ్రామానికి చెందిన వేదపండితులు బ్రహ్మశ్రీ ఆవునూరి నాగరాజుశర్మకు ఉగాది పురస్కారం లభించింది. శిఖరం ఆర్ట్ థియేటర్స్ హైదరాబాద్‌వారు హిందూధర్మ పరిరక్షణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న నాగరాజుశర్మకు ఉగాది నంది, జాతీయ పురస్కారం అవార్డును తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్‌గుప్త అందుకున్నారు. ఉగాది నంది పురస్కారం అందుకున్న నాగరాజుశర్మను పలువురు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు.

## విద్యార్థులకు ఓఆర్ఎస్ అందజేత



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వార్షిక పరీక్షలు రాస్తున్న 10వ తరగతి విద్యార్థులకు వేసవి కాలం దృష్ట్యా సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ జ్యూస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి చెందిన శ్రీపతి సాయితేజ, శ్రీపతి హర్షిత్‌సాయిల సహకారంతో 5వందల ఓఆర్ఎస్ ప్యాకెట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలి వెళ్లిన బీజేపీ నాయకులు



మానకొండూర్, ప్రభాతవార్త : సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు సభకు తరలి వెళ్లారు. బహిరంగ సభలో పాల్గొన్న జాతీయ , రాష్ట్ర నాయకులను గడ్డం నాగరాజు, ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## - మాజీ ఎమ్మెల్యే విజయ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. మున్సిపల్ పరిధిలోని శాస్త్రీయ నగర్‌లో నియోజక వర్గ క్రికెట్ పోటీలు సుల్తానాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శనివారం రోజు మండలంలోని గట్టెపల్లి, మున్సిపల్‌లోని దుబ్బపల్లికి ఫైనల్ పోటీలు జరుగగా, ఇందులో గట్టెపల్లి టీం మొదటి విజేతగా గెలుపొంది 20వేల నగదును గెలుపొందారు. రెండోవ బహుమతిగా సుల్తానాబాద్ దుబ్బపల్లి టీం 10వేల నగదును అందుకన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య, ప్రేమ్ సాగర్ రెడ్డి, రవీందర్, రాములు, దామోదర్ రావు, కుమార్ కిషోర్, రాజయ్య, రాజు తదితరులున్నారు.



# మానవాళి మనుగడ కొరకు పని చేయాలి-జెడ్పీ చైర్మెన్ మధు

రామగిరి, ఏప్రిల్08, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు తమ మతంతో పని లేకుండా మానవాళి మనుగడ కొరకు నిరంతరంగా పని చేయాలని జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం యేసుక్రీస్తు చనిపోయి రోజును పురస్కరించుకొని రామగిరి మండలంలోని యూపీఎఫ్ ఫాస్టర్ చేప్పట్టిన రన్ ఫర్ జీసెస్ శాంతి ర్యాలీని చేపట్టారు. ఈక్రమంలో బేగంపేట్ క్రాస్ రోడ్డ వద్ద ర్యాలీ జిల్లా పరిషత్ చైర్మెన్ పుట్ట మధూకర్ పాల్గోన్నారు. ఈసందర్భాంగా యేసు జననం, మరణం ఎంతో గొప్పదని మధు అన్నారు. యేసు ప్రభువు సిలువ వేయబడి చనిపోయిన రోజుగా, అదే విధంగా ప్రజలను ఆయన రక్షించుకోవాడానికి తిరిగి ఆదివారం ఆయన లేచిన రోజుగా యేసు విశ్వాసకులు మాకు దేవుడు న్నాడనే నమ్మకంతో ఘనంగా వేడుకల్ని జరుపుకుంటారని అన్నారు. కుష్ట రోగులను ముద్దాడిని తమం క్రీస్తుమతంగా దేశంలో చూశా మన్నారు. ఈశాంతి ర్యాలీలో రామగిరి యూపీఎఫ్ ఫాస్టర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.




# అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మ హత్య

రామగిరి, ఏప్రిల్08, ప్రభాతవార్త



మండలంలోని రామయ్యపల్లి గ్రామంకు చెందిన వృద్ధిడు ఆత్మహత్య చేసుకొని మరణించిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, రామగిరి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వేళ్ళితే రామయ్యపల్లి గ్రామంకు చెందిన నివాస్‌రెడ్డి(57) అనే వృద్ధుడు గత కొద్ది రోజులుగా వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్నాడని వారి కుమారులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఈక్రమంలోనే తమ నాన్న దోతితో ఉరి వేసుకొని చనిపోయాడని, తమ నాన్న మరణం పట్ల ఏలాంటి లేవని పేర్కోన్నారు. అయితే ఈక్రమలో ప్రకారం తీసుకోచట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కుమారులు ఫిర్యాదు చేశారని రామగిరి పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ కార్పొరేషన్ అధికార ప్రతినిధులుగా చుక్కల శ్రీనివాస్, బాదవత్ సారయ్య నాయక్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధికార ప్రతినిధులుగా చుక్కల శ్రీనివాస్, బదావత్ సారయ్య నాయక్‌లు నియమితులయ్యారు. ఎఐసిసి సెక్రటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు దుర్గానగర్‌లోని లక్ష్మి ప్రసన్న కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశం సందర్భంగా వారికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, ముదాం శ్రీనివాస్, ఈదునూరి హరిప్రసాద్, సిరిశెట్టి సతీష్, పాతపల్లి రవి, బొమ్మక రాజేష్, నజీమోద్దిన్, తిప్పారపు శ్రీనివాస్, సింహాచలం కల్యాణి, దూళికట్ట సతీష్, కౌటం సతీష్, మహేష్, కార్తీక్, కిరణ్, ఆశ్రఫ్‌తోపాటు తదితరులున్నారు.

# ఆదివరహా స్వామిని దర్శించుకున్న సివిల్ జడ్జీలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.




కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరహా స్వామిని గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి ఆర్.రాజ్‌కుమార్, మంథని జూనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీధర్ శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలతోపాటు స్వామివారి జ్ఞాపికను వారికి అందజేశారు.

# కోవిడ్ మృతుని కుటుంబానికి 25వేల ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో శ్లోక ట్రస్ట్ ముంబై వారి ఆర్థిక సహాకారంతో కన్నాల గ్రామానికి చెందిన కోవిడ్ మృతుని బాధిత కుటుంబం తీగుట్ల సౌజన్య కుమారుడు తీగుట్ల సంహేత్ విద్య కోసం 2023-24 విద్యా సంవత్సరంకు 25వేల రూపాయలు సహాయాన్ని శనివారం అందజేశారు. వచ్చే సంవత్సవం 27వేల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామని, బాబుకు 18 సంవత్సరాలు వచ్చే వరకు ఇలాగే సహాయం చేస్తామని క్లబ్ సెక్రటరీ సతీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సంపత్ రావు, జెడ్ సి కంకటి శ్రీనివాస్ ఉన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకుడు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కేశవనగర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రేగుంట్ల భూదేవి కుటుంబాన్ని శనివారం బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించారు. భూదేవి మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, వడ్లకొండ తిరుపతి తదితరులున్నారు.

# సినీ నటుడు అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



సినీ నటుడు అల్లు అర్జున్ జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని శ్రీనివాస థియేటర్‌లో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి చిరంజీవి యుత రాష్ట్ర ఉపాధ్యక్షుడు గట్ల రమేష్, అభిమాన సంఘాల అధ్యక్షులు కాంపల్లి సతీష్, థియేటర్ మెనేజర్ రవి పాల్గొని పుట్టిన రోజు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. గోదావరిఖని పట్టణ అల్లు అర్జున్ ఫ్యాన్స్ ప్రధాన కార్యదర్శి అడప క్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ వేడుకలలో ఉపాధ్యక్షులు మంథని శ్రవణ్, ప్రధాన కార్యదర్శి అస్లాం, రఘు, పవన్, తాజ్, లోకేష్, రోషన్, శ్రీకాంత్, శివ, గణేష్ తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ I జిఎంను కలిసిన మాజీ లైజనింగ్ ఆఫీసర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చింతల శ్రీనివాస్‌ను సింగరేణి మాజీ లైజనింగ్ ఆఫీసర్ కొమిరెడ్డి భూంరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జిఎం చింతల శ్రీనివాస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్టేట్ ఆపీసర్ బాలసుబ్రహ్మణ్యం, కృష్ణా, బుచ్చిబాబు తదితరులున్నారు.

# ఖబ్రస్థాన్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఖబ్రస్థాన్ ను శనివారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఖబ్రస్థాన్ లో ముస్లీం పెద్దల సమాధుల మధ్యలో ఏపుగా పెరిగిన చెట్ల పొదలను తొలగించి వచ్చిపోయే వారికి ఇబ్బంది లేకుండా చేస్తామని ముస్లీం పెద్దలకు హామీ ఇచ్చారు.

**- అంబేద్కర్ జయంతి ఏర్పాట్ల పరిశీలన**

ఏప్రిల్ 14 న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ జయంతి ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు. డ్రైన్ సమస్య ఉందని స్థానిక కౌన్సిలర్ రవీందర్ తెలుపగా సమస్యను పరిశీలించి సమస్య అతి త్వరగా పరిష్కరిస్తామని స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ కి వార్డు ప్రజలకు మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాతకాల రమేష్, పొనగంటి సారంగం, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మేడిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కరాటే గ్రేడింగ్ టెస్ట్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఎల్ఎండీ కాలనీలోని సెయింట్ ఆంథోనీ హైస్కూల్ లో కరాటే మాస్టర్ బుర్ర ప్రవీణ్ కుమార్ మానస ఆధ్వర్యంలో ఆరు నెలలుగా శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ పూర్తి కావడంతో శనివారం విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొని పలు రకాల బెల్ట్స్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోహన్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ ఎనమళ్ళ శ్రీదేవి, టిఎన్జీవో ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్, ఎంపిపి కేతిరెడ్డి వనిత హాజరయ్యారు. డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.... కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారన్నారు. కరాటే నేర్చుకునేలా పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. టిఎన్జీవో అధ్యక్షులు జగదీశ్వర్ మాట్లాడుతూ.... పిల్లలకి ఉచిత కరాటే శిక్షణ ఇప్పిస్తున్న సెయింట్ ఆంథోని స్కూల్ యజమాన్యాన్ని అభినందించారు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఎక్సమినర్ కె. వసంత్ కుమార్, పాఠశాల హెచ్ఎం కరస్పాండెంట్ రంజీత్ రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట – బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ల మధ్య దుబ్బా మల్లన్నకు దగ్గరలో ఒక గుర్తు తెలియని వ్యక్తి దాదాపు 35 నుండి 40 సంవత్సరాలు వయసు గల వ్యక్తి రైలు పట్టాలపై మృతి చెంది ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే ట్రాక్ పై బహుశా ఏదో రైలు బండి నుండి పడుట వలన గానీ లేదా ఏదైనా ఇతర కారణాల వలన గానీ చనిపోయి ఉండవచ్చునని తెలిపారు. మృతుడు వంకాయ రంగు, ఫుల్ షర్ట్, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, నలుపు తల వెంట్రుకలు, గడ్డం, చామన రంగు ఛాయా, కోళ ముఖం, ఎడమ వైపు ఛాతీపై పద్మ అని తెలుగులో పచ్చబొట్టు కుడి చేతికి వెండి లాంటి కడియం ఉన్నట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లేవని శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హాస్పటల్ మార్చురీ రూమ్ లో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. మృతి చెందిన వ్యక్తి గుర్తింపు ఏమైనా వివరాలు తెలిసినచో జి. తిరుపతి రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం కి ఫోన్ నెంబర్లు 9949304574, 9440700039 తెలుపాలని కోరారు.

## జమ్మికుంట పట్టణ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన బర్పాటి రమేష్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణ సిఐ గా బర్పాటి రమేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటి వరకు ఆసిఫాబాద్ జిల్లాలో సిఐ గా బాధ్యతలు నిర్వహించిన బి. రమేష్ జమ్మికుంట పట్టణ సిఐ గా బదిలీ కాగా శనివారం జమ్మికుంట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. ఇప్పటి వరకు జమ్మికుంట పట్టణ సిఐ గా విధులు నిర్వహించిన కె. రామచందర్ రావు జగిత్యాల సిఐ గా బదిలీ పై వెళ్ళారు. పట్టణ సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ కు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు జమ్మికుంట పట్టణ సిఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన కె. రామచందర్ రావు సమర్థవంతమైన అధికారిగా ప్రజల నుండి మన్ననలు పొందారు. నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని, పైరవీలకు తావు లేకుండా బాధితులు నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితుడి కుటుంబానికి పరామర్శ



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను శనివారం కార్పొరేటర్, ఆధార్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు కంసాల శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. భవిష్యత్తులో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూకపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఓలపు గంగన్న, బిఆర్ఎస్ నాయకులు జనగం శేఖర్, కరీంనగర్ నాయకులు మారుమూల సాంబయ్య, బాలవద్ది అజయ్, నీరుకుల్ల పవన్ పాల్గొన్నారు.

## ఏకాంత సేవతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** గంభీరావుపేట మండల కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన శ్రీసీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ఆలయంలో జరిగిన సప్తవరణాలు ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. శ్రీరామనవమి నుండి మొదలుకొని తొమ్మిదిరోజుల పాటు సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్ద ఎత్తున ప్రజలు బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి ఏకాంత సేవలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఏకాంత సేవ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రధాని దిష్టి బొమ్మ దహనం




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రధాని మోడి పర్యటనను నిరసిస్తూ శనివారం కొత్త బస్టాండ్ సమీపంలోని తల్లి తెలంగాణ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర దిష్టిని సిపిఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ తెలంగాణకు ఎలాంటి హామీలు నేర వేర్చలేదని అన్నారు. సింగరేణిని ప్రవేటీకరణ చేయనని చెప్పుతునే సింగరేణి బావులను ప్రవేటీకరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రవేటీకరణ చేయకుండా ఉద్యమం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం రవి, రాములు, రమేష్, మల్లేశం, వేణు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**-బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో**

భారత్ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీచౌక్లో శనివారం ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సబ్బని హరీష్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు నయా పైసా ఇవ్వలేదని అన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ, ఐటిఐఆర్ ప్రాజెక్టు, మెడికల్కాలేజీ, నవదయ విద్యాసంస్థలు ఎలాంటివి కూడా మంజూరు చేయడం లేదని అన్నారు. సింగరేణి కేంద్ర ప్రభుత్వం ప్రవేటు చేయదని చెప్పి, ప్రవేటీకరణకు ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి పై తన వైఖరి ఎంటో తెలియాజేయాలని అన్నారు. నాయకులు సంతోష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చీర్లవంచలో చిరుతల రామాయణం

**- రామాయణాన్ని ప్రారంభించిన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో శుక్రవారం రాత్రి జిల్లా మహాభారతం, రంగస్థలం సంక్షేమ కళాకారులతో గ్రామంలో చిరుతల రామాయణం నిర్వహించగా ఆ కార్యక్రమాన్ని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులను కళలను మరిచిపోయిన సమయంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ జక్కుల రవీందర్‌కు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కుంటుపడిపోతున్న కళాకారులకు గుర్తింపుతో పాటు తెలంగాణ భాషలో అనేక సినిమాలు కథలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మూడు రోజుల పాటు సంపూర్ణం రామాయణం వేస్తున్న కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు ప్రజాప్రతినిధులకు తెలిపారు. అనంతరం సర్పంచ్ జక్కుల రవీందర్, స్థానిక నాయకులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపిటిసి నలువాల రేణుక జలంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, బియ్యాల కొండలరావు, వార్డు సభ్యులు, చిరుతల నాటక కళాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హంగు ఆర్భాటాలకు దూరం అభివృద్ధిలో అందలం

**- నా గ్రామ ప్రజలే నాకు హైకమాండ్ - సర్పంచ్ చాకలి రమేశ్**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలోని గూడూరు గ్రామం హంగు ఆర్బాటాలకు దూరంగా ఉంటూ అభివృద్ధిలో మాత్రం దూసుకుపోతుంది. సర్పంచ్ చాకలి రమేశ్ పాలకవర్గం సహకారంతో గత నాలుగు సంవత్సరాల పాలన కాలంలో ముస్తాబాద్ నుండి గూడూరు వరకు గుంతలమయంగా ఉన్న తారు రోడ్డు అభివృద్ధి పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, ప్రగతి భవనం, సిసి రోడ్లు, మురికి కాలువలు, హైమాస్ లైట ఉల, ముఖ్యంగా గ్రామంలో రెండు లక్షల ఊపాయల ఖర్చుతో సీసీ కెమెరాల ఏర్పాటు, యాభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎస్డీఎఫ ఫండ్‌తో అధునాతనమైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు జరుగుతుండగా రోడ్డుకు ఇరువైపులా స్వాగతం పలికే చెట్లు పచ్చదనం పరిశుభ్రతతో ఎంతో ఆహ్లాదాన్ని కలిగించే విధంగా గ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుంది. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గతంలో కేటిఆర్ గ్రామంలో పర్యటించిన సందర్భం ఉంది. వీధి దీపాలు, డ్రైనేజీల పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సౌకర్యంలో గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సర్పంచ్ పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్పంచ్ రమేశ్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**నా గ్రామ ప్రజలకే నాకు హైకమాండ్...**

గూడూరు గ్రామానికి సర్పంచ్‌గా సేవ చేసే అవకాశం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్ల నా గ్రామ ప్రజల ఆశీర్వాదంతో నాకు దక్కిందని సర్పంచ్ చాకలి రమేశ్ అన్నారు. ప్రజల శ్రేయస్సే కోసం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ఎలాంటి హంగు ఆర్భాటాలకు మా గ్రామంలో తావివ్వకుండా అభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యతనిస్తానని నా గ్రామ ప్రజలే నాకు హైకమాండ్ కావున వారి సహకారంతో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గ్రామస్తులకు అందించడం నా బాధ్యతగా భావిస్తానని అన్నారు. గ్రామంలో ఇప్పటికీ ఎనలేని అభివృద్ధి జరిగినా ఇంకా చేయాల్సిన పనులు కొన్ని మిగిలిపోయాయి. వాటిని కూడా పూర్తి చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనంలో అందరూ పాల్గొనాలి

**- జనగామ శరత్‌రావు**

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్నందున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని సెవాలాల్ తండా, తెర్లుమద్ది, బందనకల్, మోహినికుంట, మద్దికుంట, పలు గ్రామాలలో పర్యటించిన మండల ప్రజాప్రతినిధులు ఆత్మీయ సమ్మేలనానికి ప్రతీ కార్యకర్త బాధ్యతగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య, మండల రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పాల్గొన్నారు.

## నేరెళ్ల బాధితులను పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని నేరెళ్ల గ్రామంలో నేరెళ్ల ఘటన బాధితులను బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం కలిసి పరామర్శించారు. ఈ మేరకు నేరెళ్ల ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించే ముందు నేరెళ్ల ఘటన బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన ఎస్పి, ఎస్ఐలపై కఠిన చర్యలను తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ దళిత బిడ్డలకు సమాజం అండగా నిలవాలన్నారు.

## మృతదేహంతో భార్య ఇంటి ఎదుట కుటుంబీకుల ధర్నా

**- స్వగ్రామం చేరిన వలస జీవి మృతదేహం**

**- సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ మొగిలి**

**- కుటుంబీకుల ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** ఆత్మహత్యకు కారణమైన భార్య ఇంటి ఎదుట మృతుని కుటుంబీకులు ధర్నాకు దిగిన సంఘటన శనివారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ముచ్చర్ల గిరిజన తండాకు చెందిన భూక్య అజయ్(22) గత నెల 30న మలేషియా దేశంలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే భూక్య అజయ్ ఇదే తండాకు చెందిన సరితను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. తదనంతరం జీవనోపాధికి అజయ్ మలేషియా వెళ్లాడు. సిద్దిపేటలో కానిస్టేబుల్ కోచింగ్ తీసుకుంటున్న సరిత మరియు అత్తమామల వేధింపుతో మనస్థాపం చెందిన అజయ్ మలేషియాలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య అత్తమామలు మరొక వ్యక్తి వేధింపులతోనే తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడని కొడుకు శవంతో కుటుంబీకులు ఆందోళనకు దిగారు. తన కొడుకు మృతికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి ఎల్లారెడ్డిపేట సీఐ మొగిలి స్థానిక ఎస్ఐ మహేష్‌లు వెళ్లి మృతుని బంధువులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు భార్య సరిత అత్త మామ రాజి కన్న రమేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. మృతదేహం స్వగ్రామం రాకతో కుటుంబీకులు గ్రామస్తుల రోదనలు మిన్నంటాయి. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బదిలీలు పదోన్నతుల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

**- టిఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన కోర్టు కేసు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి వేసవి సెలవుల్లో బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని టిఆర్‌టిఎఫ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడిగా బదిలీలు పదోన్న తులు లేకపోవడం, ఖాళీలు భర్తీ చేయకపోవడంతో విద్యారంగం సంక్షోభం లోకి వెళ్లిందన్నారు. రెగ్యులర్ ఎంఈవోలు, డిప్యూటీ ఈవోలు, డిఈ వోలు లేక పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ప్రాథ మిక విద్య బలోపేతంక ఆవాలంటే ప్రభుత్వం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయున్ని తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియ మించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల పరిశుభ్రత కోసం ప్రతి పాఠశాలకు స్కావెంజర్‌లను అటెండర్‌లను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్‌టిఎఫ్ అధ్యక్షులు ముత్తయ్యగారి నాగరాజు, ప్రధాన కార్యదర్శి శనిగరం మహేష్, జిల్లా కౌన్సిలర్లు, సిహెచ్ బాలకి షన్, శనిగరం రామచంద్రం, గంద్యాడపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బానోత్ కర్ణ నాయక్ కృషి అంబేద్కర్ వేడుకలకు నిధుల పెంపు

## యజమాన్యంకు కృతజ్ఞతలు... బానోత్ కర్ణ నాయక్



రామగిరి, ఏప్రిల్08, ప్రభాతవార్త

సింగరేణిలో అధికారికంగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి వేడుకలను యాజమాన్యం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అయితే ఈ వేడుకలకు కేటాయించే నిధులు వేడుకల నిర్వహణకు సరిపోవడం లేదని ఈక్రమంలో నిధులను ఏరియాల వారిగా పెంచాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు గోళ్ళ రమేష్, అధ్యక్షులు బానోత్ కర్ణ నాయక్ సింగరేణి యజమాన్యంను ఇటీవలే కోరారు. ఈక్రమంలో "వార్త దిన పత్రిక"లో గత మార్చి 27న ప్రచురించింది. అలాగే గత కొంత కాలంగా వారు యజమాన్యంను పలు సందర్భాల్లో నిధులు పెంచాలని కోరుతున్నారు. వారు చేసిన కృషి కమీటి తీర్మాణం తదితర పరిగణలోకి తీసుకున్న సింగరేణి యజమాన్యం గత గురువారం అంబేద్కర్ జయంతి వేడుకలకు రూ.60 వేల నుంచి రూ.లక్ష రూపాయలను పెంచింది. అయితే ఈ సర్క్యులర్‌లో మాత్రం ఎస్సీ,ఎస్టీ కమీషనర్ సూచనలతో పెంచినట్టు పేర్కోన్నట్టు తెలిసింది. దీనికి సంబంధించిన సర్క్యులర్ ఆయా ఏరియాలకు శనివారం చేరిందని ఆర్జీ3 ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దారు తెలిపారు. దీంతో ఈ సంవత్సరం సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను 14నా, అంగరంగ వైభవంగా నిర్వహించడంకు సంబంధిత అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని రాణి రుద్రమ దేవి క్రీడ ప్రాగణంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయాల్సిన వేడుకల్ని నిర్వహణ కమీటి ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా ఇంజనీరు ఎలీషా, సివిల్ ఎస్ఈ పద్మరాజు, లైజన్ అధికారి శ్రావణ్ కుమార్, డివైపిఎం మారుతిలు శనివారం పరిశీలించారు.

### యాజమాన్యంకు కృతజ్ఞతలు...బానోత్ కర్ణ నాయక్

సింగరేణిలో అధికారికంగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి నిర్వహించే వేడుకలను యజమాన్యం కేటాయించే నిధులు సరిపోతలేవు. ఈక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలు మార్లు యాజమాన్యంకు విన్నవించడం జరిగింది. ఈక్రమంలో పరిగణలోకి తీసుకున్న యజమాన్యం అంబేద్కర్ జయంతి నిర్వహించే వేడుకలకు రూ.లక్ష రూపాయలను పెంచడం ఆనందించదగ్గా విషయం. ఈసందర్భంగా సీఎండీ నడిమెట్ల శ్రీధర్, డైరెక్టర్ ఫైనాన్స్ నేనావత్ బలరాం నాయక్, ఆపరేషన్ ఎన్‌వికె శ్రీనివాస్, పీపీ గోపవరం వెంకటేశ్వరరెడ్డిలకు, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు గోళ్ళ రమేష్, అధ్యక్షులు బానోత్ కర్ణ నాయక్‌లు (మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్టు డీజీయం) ఎస్సీ,ఎస్టీ ఆర్జీ3 ఏఎల్‌పిల ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు ఆకునూరి బలంకూస్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుడు మృతి

చండూరు,8ఎప్రిల్,ప్రభాతవార్త:

గత రెండు రోజుల క్రితం నారబత్తుల సైదాచారి అనే భవన నిర్మాణ కార్మికుడు మిద్దె పైకప్పు నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుండి కిందపడ్డాడు.తలకు బలమైన గాయాలు అవడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా పరిస్థితితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా సైదాచారి శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. సైదాచారికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. చండూరు పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన సిఐ




చండూరు,8ఎప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మున్సిపల్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం స్థానిక సిఐ అశోక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారులకు, ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. చిలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ,మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, సభ్యులు కుంభం సత్యనారాయణ గౌడ్, కొత్తపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్రిల్ 11ను ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలి

దేవరకొండ,8ఎప్రిల్, ప్రభాతవార్త:

మహాత్మాజ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఎప్రిల్ 11ను ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బిసి పొలిటికల్ యువజన జెఏసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చింతపల్లి సతీష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక ఉధ్యమ పితామహుడు , భావితరాలకు నిత్య స్ఫూర్తి దాయకంగా నిలిచి చివరివరకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మాజ్యోతి బాపూలే అని అయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీ బహుజన కులాలన్ని ఎప్రిల్ 11వ తేదీన పూలే జయంతి ఘనంగా నిర్వహించాలని కోరారు.

## నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం

శాలిగౌరారం 08 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

శాలిగౌరారం 08 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ దాత సహకారంతో వారి తండ్రి యంగలి అంజయ్య జ్ఞాపకార్థం మండలంలోని పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు రాసే 322 మంది విద్యార్థులకు నాలుగవ రోజు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు రామడుగు వెంకట్రామశర్మ, డెంకల సత్యనారాయణ, మారం వేణుగోపాల్‌రెడ్డి, చిర్రబోయిన శ్రీనివాసులు, బల్లెం ప్రణయ తరంగ్, చిర్రబోయిన రమేష్, వావిలాల రామలింగయ్య శర్మ, గుండ్ల రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల నిరసన దీక్షను జయప్రదం చేయండి

తిరుమలగిరి 08 ప్రభాతవార్త

ప్రభుత్వ పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండలశాఖఅధ్యక్షులు జి.సుదర్శన్‌రావు, కార్యదర్శి బి.నర్సయ్య కోరారు. శనివారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యాన్ని అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో పెన్షనర్లకు ఉచితంగా అందించాలని పెండింగ్‌లో ఉన్న మూడు డిఆర్‌లు వేంటనే మంజూరు చేయాలని ప్రతి నెల మొదటి తేదినే పెన్షన్లు ఖాతాలో వేయాలని పెన్షన్ కమ్యూటేషన్ 15 నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని అడిషనల్ క్వాంటం 65 సంవత్సరాలకు వర్తింజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరి మందడి పద్మారెడ్డి, అసోషియేట్ ప్రెసిడెంట్ మద్దూరి రాములు, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, జిల్లా కౌన్సిలర్లు కాకి వెంకట్‌రెడ్డి, కందుకూరి కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి జయపాల్‌రెడ్డి, ఎం.వెంకటయ్య, కె.దామోదరచారి, కె.రాంరెడ్డి, సిహెచ్.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యేసు చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి

### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

యేసు చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి నెలకొంటుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రన్ ఫర్ జీసెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని మతాల వారు ఒకొరికొకరు వారి మతాలను, మత గ్రంథాలను పరస్పరం గౌరవించుకోవాలని, సోదరభావంతో మెదలాలని తెలిపారు. అందరి కలిసి కట్టుగా ఉంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడిస్తేన ఏ ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దెల్లి ప్రకాష్, ఉదయ్, అల్లి శంకర్ తదితరులున్నారు.

## జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా జూకంటి ప్రవీణ్‌కుమార్

రాజాపేట (ప్రభాతవార్త)

సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బీసీ ఉద్యమకారుడు జూకంటి ప్రవీణ్‌కుమార్‌ను నియమిస్తూ శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పూలే కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమితులైన జూకంటి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా బీసీ ఉద్యమంతో మమేకమై విద్యార్థి సంఘం నేతగా, బీసీ సంక్షేమ సంఘం నేతగా, బీసీల హక్కుల కోసం రాజీ లేకుండా ఉద్యమిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాల కిమటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూలే ఆలోచన విధానాలు, భావజాల వ్యాప్తి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రవీణ్‌కుమార్ నియామకం పట్ల బీసీ సమాజం, బహుజన సమాజం, అఖిలపక్ష ప్రజాసంఘాలు వ్యక్తం చేశాయి.

## కృష్ణయ్యకు నివాళులు అర్పించిన వేముల

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 8 ప్రభాతవార్త

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన నార్కట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన పుల్లెంల కృష్ణయ్య దశదిన కర్మకు హాజరయిన మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట పుల్లెంల అచ్చాలు గౌడ్, సిద్దగోని స్వామి గౌడ్,దూదిమెట్ల సత్తయ్య, కల్లూరి యాదగిరి, సట్టు సత్తయ్య, జెనిగె కనకయ్య, వేముల నర్సింహ్మా, గడ్డం పశుపతి, బింగి కొండయ్య, రవి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల పరిశీలన

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 8 ప్రభాతవార్త



పతవ తరగది వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్న మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా పరిశలించి ఏర్పాట్లను సమక్షించారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని సూచించారు.

## కృష్ణయ్యకు ఘన నివాళులు

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 8 ప్రభాతవార్త

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు పుల్లెంల కృష్ణయ్య గౌడ్ దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు జిల్లా ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట ఎంపిటిసి -2 పుల్లెంల ముత్తయ్య గౌడ్, పుల్లెంల లింగయ్య గౌడ్, జిల్లా నాయకులు వడ్డెగోని నర్సింహ్మా గౌడ్, వడ్డెగోని రామలింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌తోనే ఐటి రంగంలో ఉద్యోగం సంపాదించిన చొప్పదండి శ్రీచైతన్య విద్యార్థులు

చొప్పదండి ప్రభాతవార్త:
హెచ్‌సిఎల్ కంపెని ప్రతిష్టాత్మకంగా చెపట్టిన టెక్ బి ప్రోగ్రాంలో చొప్పదండి శ్రీ చైతన్య కళాశాలకు చెందిన విద్యార్థులు కె. సహాన, ఎస్. నాగవర్షిని, సి.హెచ్. ప్రవళిక హెచ్‌సిఎల్ కంపెనిలో ఐటిరంగంలో ఉద్యోగం సాధించారు. వారిని చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అభినందించి చిన్నతనంలోనే ఐటి రంగంలో ఉద్యోగం సాధించడం చొప్పదండి పట్టణానికి గర్వకారణమని భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఐటి రంగంతో పాటు ప్రభుత్వ రంగంలో ఉద్యోగం సంపాదించే విధంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని దాని ఫలితమే మా విద్యార్థులు ఐటి రంగంలో ఉద్యోగం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుండేటి



వెంకటరమణ, డైరెక్టర్ పంతగాని అనిల్ కుమార్, డైరెక్టర్ వెంగళ హరిప్రసాద్, కస్తూరి వెంకటేశం, సిరిపురం శ్రీధర్, చెట్‌పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండ

### -ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

చొప్పదండి ప్రభాతవార్త:
మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలపరిధిలోని బూర్గుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో చొప్పదండికి చెందిన ముస్లిం మైనార్టీ లు శనివారం కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కబ్రాస్థాన్ కాంపౌండ్‌వాల్, షాదిఖానాలు శిథిలవస్థకు చేరాయని నూతనంగా ఏర్పాటైనా ఈద్గాకి సిసి రోడ్డు, పలు గ్రామాలలో కబ్రస్తాన్‌ల కాంపౌండ్ నిర్మాణలకి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంతో మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమండల పరిషత్ కో ఆప్షన్ ఫోరం, జిల్లా అధ్యక్షులు ఎండి



షఫిక్ రహ్మాన్‌పాషా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సమీన సుల్తానా, ఖాజా అలీ, అజ్జు, అస్గర్ అలీ, జలీల్, ఇమామ్, మునవ్విర్, మున్వర్ అలీ, నాసర్, చాంద్‌మియా, రజాక్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల అభ్యున్నతికి నిధులు కేటాయించడం హర్షనియం

### - ఎస్.సి., ఎస్.టి. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యాకులు బిజిలి తిరుపతి

చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలకు నిధులు కేటాయించడం హర్షనియమని ఎస్.సి., ఎస్.టి. తెలంగాణ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బిజిలితిరుపతి అన్నారు. ఈ మేరకు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటి పరిధిలోని గురుకుల పాఠశాలలకు కొత్తగా 235 కోట్లు మంజూరు చేయడంతో విద్యాభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేసిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన విద్యార్థులు సరైన విద్య అందుబాటులో లేక చాలా ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంతో ఆ సమస్య లేకుండా కార్పోరేట్ చదువులకు దీటుగా విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయని అన్నారు. ఈ నిధులతో అన్ని గురుకులాలలో విద్యావసరాలు కనీస మౌళిక సదుపాయాలు తీరి విద్యార్థులు విద్యారంగంలో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు.



## ఈ నెల 10న మందుబాబులు - మరణం అంచున పాట ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త:
ఈ నెల 10న మందుబాబులు మరణం అంచున పాట ఆవిష్కరణ ఘనంగా నిర్వహిస్తున్నట్లు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కవి చిత్రకారులు, దర్శకులు, కళ్యాణం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 10న భసంత్‌నగర్‌లో రచయిత ఐఎఎస్‌అధికారి పరికిపండ్ల నరహరి చేతులమీదుగా ఈ పాటను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఐసిఐ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కలయిక ఫౌండేషన్ చైర్మెన్ నారాయణ చేరాల హాజరుకానున్నరని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో విచ్చలవిడిగా వెలిసిన మందు షాపుల వల్ల మందుకు బానిసలైన ప్రజల జీవనవిధానం, పల్లె వాతావరణం ఎలా ఉంటుందో ఈ పాటలో తెలుస్తుందని అన్నారు. తన సంస్థ అయిన రాజ్ రాజ్‌మీడియా హౌస్ నిర్మాణంలో ఇలాంటి పాటల చిత్రీకరణ ఆగకుండా కొనసాగుతుందని తెలిపారు.



# పల్లె ప్రకృతి వనం ఫెన్సింగ్ తొలగింపు

రామడుగు ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఫెన్సింగ్‌ను ఇదే గ్రామానికి చెందిన ముంజ రాజశేఖర్ తొలగించి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్రామ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పల్లె ప్రకృతి వనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుమారు కోటిన్నర విలువ గల భూమిని ముంజ రాజశేఖర్ కొందరు వ్యక్తులతో కలిసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని గ్రామ ప్రజలకు సంబందించిన భూమిని సర్పంచ్‌గా కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. సోషల్ మీడియాలో తమ దంపతుల ఇరువురిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వీడియోలు పోస్టు చేస్తున్నడని ఇదే విషయమై స్థానిక




పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకవడం లేదని ఆరోపించారు. మరోరెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ కు పోలీస్ కమీషనర్‌కు జరిగిన సంఘటనలపై ఫిర్యాదు చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## పలు గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనం

### -- ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని బాయమ్మపల్లి, ఇందుర్తి, శానగోండ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ ప్రజల మౌళిక వసతుల కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని, ఆసరా ఫించన్లు, రైతుబంధు, రైతు భీమా, సిఎం రిలీఫ్ ఫండ్, రైతులకు 24 గంటల కరెంటు మొదలగు ఎన్నో పథకాలు పెట్టిన ఘనత కేసీఆర్ కు దక్కిందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారని, ఈ పథకాల గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు తెలుపాలని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేందర్, కావేటి రాజు యాదవ్, గ్రామాల సర్పంచులు తెలుసూరి కొమురయ్య, అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, గుంటి సునీత శ్రీనివాస్, ఎంపిటిసి జీల తిరుపతి, సర్పంచులు పోతుగంటి రమరాజు, గుండేటి మధు యాదవ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు బోడకుంటి చిన్నస్వామి, గట్టు మహేష్, బుద్దే పోశెట్టి, ఓదార్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు వరం మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీం

ఓదెల, ప్రభాత వార్త:
ఈనెల ఒకటవ తేది నుంచి భారత ప్రభుత్వ తపాలాశాఖ వారు ఆడపిల్లలు, మహిళల కొరకు కొత్తగా అతి ఎక్కువ వడ్డీతో ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ పేరిట కొత్త స్కీం ను రూపొందించిందని, ఈ స్కీమ్ ని ఆడపిల్లల తల్లిదండ్రులు అలాగే మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం రూ. 1000 గరిష్టంగా రూ. 2 లక్షలతో ఈ అకౌంట్ ని ప్రారంభించవచ్చునని, ఈ డిపాజిట్లపై 7.5 శాతం వడ్డీ ప్రతి త్రైమాసికానికి చక్ర వడ్డీతో వస్తుందని వివరించారు. ఒకసారి ఖాతా ప్రారంభించిన తర్వాత 3 నెలల వరకు మళ్లీ తెరవరాదని, మొత్తంగా 2 లక్షలు మించరాదని ఒక సంవత్సరం తర్వాత 40 శాతం అమౌంట్ ని విత్ డ్రా చేసుకునే అవకాశం ఉందని, మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ లో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## అరుదైన శస్త్ర చికిత్స చేసిన సింగరేణి ఆసుపత్రి వైద్యులు

గోదావరిఖని, ప్రభాతవార్త:
సింగరేణి ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. జిడికె 1వ ఇంక్లయిన్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న జి.కరుణాకర్ రెడ్డి తల్లి సరోజన గత 2 నెలలుగా కడుపు నొప్పి, అయాసంతో బాధ పడుతూ సింగరేణి ఆసుపత్రిలో ఈ నెల 3న చేరారు. ఆమెను గైనకాలజిస్ట్ డాక్టర్ ఇందిరా పరీక్షించి, స్కానింగ్ చేసి 36 వారాల పరిమాణం గల 8 కేజీల సిస్ట్ ఉన్నట్లుగా గుర్తించారు. ఆపరేషన్ చేసేందుకు మత్తు డాక్టర్‌కు పంపగా, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ వినోద పరీక్ష చేసి ఆమెకు గుండె జబ్బు ఉన్నట్లు గుర్తించి, రిస్క్ తీసుకొని మత్తు ఇచ్చారు. అనంతరం వైద్యులు ఆపరేషన్ చేసి సిస్ట్‌ను తొలగించారు. ఈ ఆపరేషన్‌లో సిస్టర్ కవిత, ఆరిఫ్, బాయ్స్ రాములు, శ్రీను పాల్గొన్నారు. ఆపరేషన్ టీమ్‌ను డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్ అభినందించారు.

# రామగుండంలో త్రిముఖ పోటీ

**- రంగంలోకి దిగిన భాజాపా అభ్యర్థి సోమారపు సత్యనారాయణ**

**- రసవత్తరం కానున్న రాజకీయం**





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో మూడు ప్రధాన జాతీయ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలోకి దిగాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ , బిఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నికల ప్రచారంలోకి దిగి సభలు, సమావేశాలు నిర్వహిస్తుండగా, బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ కూడా తాజాగా ఎన్నికల ప్రచారంలోకి దిగారు. ఆయన కూడా భాజాపా అభ్యర్థిగా వాల్ రైటింగ్ ప్రారంభించారు. దీంతో దేశంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రామగుండంలో ఎన్నికల ప్రచారంలో పోటీ పడుతున్నారు. అయితే వీరు ముగ్గురు కూడా ఆయా పార్టీల నుంచి టికెట్ వస్తుందని నమ్మకంతో ఎన్నికల ప్రచారంలోకి దిగారు. ఇప్పటి వరకు వీరందరూ కూడా అనధికారికంగానే ఈ పార్టీలను వాడుకుంటున్నారని చెప్పవచ్చు. భవిష్యత్‌లో రాబోయే ఎన్నికలలో వీరికి ఆ పార్టీ టికెట్ బీఫాం వస్తుందన్న నమ్మకంతో చేస్తున్నారు. ఈ పార్టీలలో కూడా ఇతరులు వీరి స్థానంలో మాకే పార్టీ టికెట్ ఇస్తుందని వారి వారి అనుచరులు కూడా ప్రచారం చేస్తున్నారు. అ యితే ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కోరుకంటి చందర్‌కు ప్రధాన ప్రత్యర్థులుగా కాంగ్రెస్, భాజాపా అభ్యర్థులు, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, శాప్ మాజీ చైర్మన్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఉన్నారు. వీరిలో ముగ్గురు కూడా హేమా హేమీలు అని చెప్పవచ్చు. రామగుండం జనరల్ క్యాటగిరిగా ప్రకటించినప్పటి మూడు పర్యాయాలు జరిగిన ఎన్నికలలో రెండు సార్లు వరుస విజయాలు సోమారపు సత్యనారాయణకు అందాయి. గత ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా సింహం గుర్తుతో ఎన్నికలలోకి దిగిన కోరుకంటి చందర్ శ్రీమతి అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సమయం ఎన్నికల సమయం అయినందున చందర్‌కు అనూహ్యంగా సానుభూతి, అనుకూల పవనాలు ఎన్నికలలో విపరీతంగా ప్రభావితం చేసిందని పరిశీలకులు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సారి జరిగే ఎన్నికలలో ఎవరికి ఏ విధమైన ప్రభావం ఉంటుందో ఇప్పుడే చెప్పలేము. ఈ ఎన్నికలలో ప్రజలు నిజమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని ప్రజలు, పరిశీలకులు భావిస్తున్నారు. అందుకే ఈ సారి జరిగే ఎన్నికలు రసవత్తరంగా ఉండే అవకాశం ఉందని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు.

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

మొదటి పేజీ తురువాయి..







తారసపడే అవకాశం ఉన్నందున,అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు పూర్తిస్థాయిలో శిక్షణ పొందినట్లయితే అలాంటి వ్యక్తుల ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు.గుండెపోటు వచ్చిన వారికి ఆన్ దిస్పాట్ సిపిఆర్ చేయడం వల్ల వారి యొక్క ప్రాణాలను కాపాడడం జరుగుతుంది.ఈ యొక్క సిపిఆర్ చేసే కాలనీ గోల్డెన్ హావర్ భావించడం జరుగుతుందని అన్నారు.సర్వేల ప్రకారం గుండెపోటు సంభవించినప్పుడు సిపిఆర్ చేయడం ద్వారా 60 శాతం ప్రాణాన్ని కాపాడవచ్చు అని అన్నారు.పోలీస్ సిబ్బందిలో ముఖ్యంగా ట్రాఫిక్ విధులు,బ్లూ క్లోట్,పెట్రోకార్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఈ యొక్క సిపిఆర్‌పై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్,వైద్య శాఖ వారి సహాయంతో విడతల వారీగా జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లకు,హోటల్లో పనిచేసే సిబ్బంది పెట్రోల్ బంక్‌లో పనిచేసే వారికి ఈ శిక్షణ ఇవ్వడం ద్వారా కార్డియా మరణాలు చాలా వరకు నియంత్రణలోనికి వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాష్,డిప్యూటి డిఎమ్ అండ్ ఎచ్‌వో శ్రీనివాస్,మెడికల్ ఆఫీసర్స్, శ్రీకాంత్, రవిశంకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వామనమూర్తి, నవీన్, టౌన్ ఇన్స్పెక్టర్ కిషోర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పది పరీక్షలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

మొదటి పేజీ తురువాయి..

**జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టెన్త్ క్లాస్ బోర్డు ఎగ్జాంలో భాగంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చుక్క రామయ్య హైస్కూల్,స్ట్,థేరేశ్ హైస్కూల్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అనంతరం మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యంతో పాటు రూమ్‌లలో వెళుతూ ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు.

# ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాజిదా అతారి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని శనివారం జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాజిదా అతారి తన బృందంతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సివిల్ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని ప్రసవాల సంఖ్య పెంచాలని సివిల్ ఆసుపత్రి సూపరిండెంట్ ను ఆదేశించారు. అలాగే వ్యాధీ నిరోధక టీకాలు సమయానికి వేసుకోవాలని, అశ్రద్ధ చేయకూడదని సూచించారు. కంటి వెలుగు శిబిరాలను 18 సంవత్సరాల పై బడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వైధ్యాధికారులు, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ ఎడ్యుకేటర్ అశోక్ కుమార్, సిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న వరంగల్ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి సరిత



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని శనివారం అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి సరిత కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం చిత్రపటం అందజేశారు.

# బుగ్గారం మండలంలో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**- పార్టీకి కార్యకర్తలే బలం బలగం - కలిసికట్టుగా పార్టీ కొరకు కష్టపడాలి**

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**బుగ్గారం,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శనివారం రోజున స్థానిక పోచమ్మ ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారాధ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సారి దేశంలో బిఆర్ఎస్ పార్టీ రాణించాలని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పేదలకు కంటి వెలుగు,రైతులకు రైతుభీమా,రైతు బంధు,పేదలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. ఇటు రాష్ట్రంలో అటు దేశంలో బిఆర్ఎస్ అధికారంలో రాణించాలని దీనికి తోడు పార్టీకి కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయడం ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మూల సుమలత,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్, జెడ్పిటిసి బాధినేని రాజేంధర్,ఎంపిపి బాదినేని రాజమణి,వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుసింధర్,మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రెహమాన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతిబాల సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామ బిఆర్ఎస్ నాయకులు బుర్ర ప్రదీప్ తెలంగాణ జ్యూట్ బ్యాగ్ సెంటర్‌ను జగిత్యాల పట్టణంలో సాయి బాబా గుడి దగ్గర శనివారం ప్రారంభించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు గుగ్గిల్ల హరీష్,తోట మల్లికార్జున్,సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్, నాయకులు కొలగాని సత్యం,ఆనంద్‌రావు,లవంగ రాజ్‌కుమార్, సదాశివ రావు, శ్రీనివాసరావు, మహేష్, రామ్ కిషన్ పాల్గొన్నారు.

